Registered No. 1118

విడివ 3 అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 16-11-41 ఆదివారము MADRAS, SUNDAY NOVEMBER 16, 1941 ★ No. 224

గుంటూరు కాటన్‌ప్రెస్
కనకోత్సవ ప్రసంగము

భావసంచారి
తమాషా ఖులాసా

ఆర్కు రాయల్ విధ్వంస ప్రతీకార ప్రతిజ్ఞ

అడ్మిరాలిటీ ఫస్టులార్డ్ అలెగ్జాండరు ప్రకటన

ఆర్కు-రాయల్‌లో ఒక్కరుమాత్రం చనిపోయిరి

నౌకాశాఖ ప్రకటన

లివర్‌పూల్, నవంబర్ 15: —

'హుడ్'ను ముంచినప్పుడు పగ సాధించినట్లు యిప్పుడుగూడ ఆర్కు-రాయలు విధ్వంసమైన సందర్భమున మేము పగసాధించెదము అని శనివారంనాడు లివరపూలు యుద్ధ నావికవార సందర్భమున సుపన్యసించుచు అడ్మిరాలిటీ మొదటిప్రభువు ఏ. వి. అలెగ్జాండరుగారు చెప్పిరి. కొత్తదనమైన వాహకయుద్ధనావ .ఖరీదును లివర్‌పూలు భరింపవలెనని అలెగ్జాండరుగారు కోరిరి. మరియు ఆయన యిట్లు చెప్పిరి.

గత యుద్ధములో 5 దేశముల నౌకాదళములు చేసినపని ఈ యుద్ధములో ఒక బ్రిటిష్ నౌకాదళము చేయుచున్నది. ఐనను సామ్రాజ్యమునందలి వివిధభాగములతో రాకపోకలు క్రమముగా జరుగుటకును, సిరియా, ఇరాను, ఇరాకులలోనికి జర్మనులు ప్రవేశింపకుండను నౌకాదళము తోడ్పడినది. పర్షియను గల్ఫ్‌గుండ రవ్వలకు సప్లయిలు పంపుటకు గూడ నౌకాదళము తోడ్పడినది. రష్యాకు యిదివరకే చాల సహాయము ముట్టినది. టాంకులు, విమానములు మందుగుండు సామగ్రి క్రమముగా అందింపబడుచున్నవి.

ఆర్కు-రాయలులో యిద్దరు, ముగ్గురు కంటె యెక్కువ నష్టముండదని నౌకాశాఖ నుండి నాకువార్త వచ్చినది. అని అలెగ్జాండరుగారు చెప్పిరి.

లండన్, నవంబరు 15:—

'ఆర్కు-రాయలు'లో ఒక్కడుమాత్రము చనిపోయెనని యిప్పుడు వార్త వచ్చినది. ఈ విషయము మరణించినవాని బంధువులకు తెలుపబడెను. అని నౌకాశాఖవారి ప్రకటన మొకటి తెలుపుచున్నది.

నావికుల సంతాపము

క్రిస్టమసులో తమ భార్యలకు, ప్రేయసులకు పంపుటకై నావికులు సేకరించుకొన్న 10 వేల పౌనుల వస్తువులు నావలో మునిగిపోయెను. పట్టుమేజోళ్లు, ఫేస్ పౌడర్లు ఛాకలెట్లు మున్నగు వస్తువులన్నియు మునిగిపోయెను.

నావికులకు కల వస్తువులన్నియు పోయినను వారికి నుంతేనియు దుఃఖముకలుగలేదు. నావపోయినందుకు అందరు దురపిల్లుచున్నారు. ఈ నావయెడల వారికి అనురాగము మెండు. నౌకాదళములో నావికుల కింత సుఖకరమైన నావ మరియొకటి లేదు. దీని యందలి ఆఫీసర్లుగూడ చాల మంచివారు. ఈ నావ త్వరలో బ్రిటన్ చేరవలసియుండెను. అది యిల్లువదలి 13 మాసములయ్యెను. తిరిగి నావ బయలుదేరునప్పుడు దానిలో పనిచేయుటకు యిప్పుడున్నవారే దరఖాస్తులు పెట్టియుండిరి. నావయందలి ఆరు పిల్లలు రక్షింపబడెను. ఈనావ నవంబరు 13 తేదీ మధ్యాహ్నము టార్పెడో చేయబడెను. వెంటనే గొప్ప శబ్దమువినబడి ఓడ యెగిరినట్టులయ్యెను. నావ 15 డిగ్రీలు ఒరిగిపోయెను. కుర్చీలలోకూర్చున్నవారు జారిపోవుచుండిరి. నావతో వచ్చుచున్న డిస్ట్రాయర్లు నావప్రక్కకు వచ్చెను.

ఆర్కు-రాయల్ చేసిన మహాసేవ

లివర్‌పూలు, నవంబరు 15:—

లివర్‌పూలులో మాట్లాడుచు పార్లమెంటు లేబర్ సభ్యుడు లెఫ్టినెంటు కమాండర్ ఫ్లెచ్చెరుగారు ఆర్కు-రాయల్ విషయమై ఈ కింది విధముగా చెప్పిరి.

మరణించినవారికి తప్ప మరెందునను మనము దుఃఖింపవలసిన అవసరములేదు. ఇంత సాహసము పనిచేసిన నావ మరొక్కటిలేదు. నావ దేశమునకు అపరిమితమైన సేవచేసెను. ఆర్కు-రాయల్ నామము శిలాక్షరముగా నుండగలదు."

అమెరికావారి సానుభూతి

న్యూయార్కు, నవంబర్ 15:—

'ఆర్కు-రాయల్' మునిగినందుకు అమెరికా పత్రికలన్నియు బ్రిటనుయెడల సానుభూతి ప్రకటించుచున్నవి. ఈనావ విధ్వంసమునకు పత్రికలలో చాల ప్రాముఖ్య మొసంగబడెను. ఈనావను ముంచితిమని అక్షరాయులవారు అనేకసార్లు చెప్పియుండిన విషయమును పత్రికలు జ్ఞాపకము చేయుచున్నవి. న్యూయార్కు టైమ్సు, న్యూయార్కు హెరల్డు, ట్రిబ్యూను, వాషింగ్టను పోస్టు ఆర్కు-రాయలు విధ్వంసము విషయమై సంపాదకీయ వ్యాసములు వ్రాయుచున్నవి. జగద్విఖ్యాతి గాంచిన నావమునిగిపోయినందుకు న్యూయార్కు టైమ్సుపత్రిక సంతాపము వెలిబుచ్చుచు నావికులలో దాదాపు అందరు రక్షింపబడినందుకు సంతసించుచున్నది.

డా॥ గోబెల్సుమాటలు యెంత అబద్ధములో యిందువలన తెలియుచున్నదని న్యూయార్కు హెరల్డు ట్రిబ్యూన్ వ్రాయుచు ఇందువలన మనకేమియు ఊరట కలుగదుఅని వ్రాయుచున్నది.

ఇటలీ యుద్ధనావల విధ్వంసము

మధ్యధరా సముద్రములో సంఘటన

లండన్, నవంబరు 15:—

మధ్యధరాసముద్రములో ఈవారప్రారంభమున ఆగ్నీస్ యుద్ధములో 4 ఇటాలియను డిస్ట్రాయర్లు ముంచబడెను, లేక నష్టపరుపబడెను. 10 శత్రుసప్లయి నావలు నాశము చేయబడెను. అని అడ్మిరాలిటీ మొదటి ప్రభువు ఏ. వి. అలెగ్జాండర్ గారు చెప్పిరి.

చీనాకు కనడా సేనలు

మెకెంజీ కింగు ప్రకటన

ఒట్టావా, నవంబరు 15:—

కనడాసైన్యం హాంగ్‌కాంగుకు అరుదెంచెను.

కనడా సైనికదళం ఒకటి హాంగ్‌కాంగు చేరినట్లు మెకాంజి కింగుగారు ప్రకటించుచు ఆదళంలో ఎందరున్నారో చెప్పలేదు. హాంగ్‌కాంగులోనున్న సామ్రాజ్యసేనల యితరదళములతో కలసి పనిచేయుననియు, బ్రిగాడియరు జె. కె. లాసనుగారు కనడా సేనానాయకుడుగా నుండుననియు చెప్పిరి.

హాంగ్‌కాంగులో తమసేన శత్రుదాడి నిరోధించుటకే ననియు, ప్రస్తుతం ఏ దేశమునందైనా రానున్న ముప్పునుండి రక్షించుకొనుటగూడా అవసరమే ననియు, అందుకే ప్రాచ్యదేశాల బ్రిటిషు సేనతో కనడాసేన గూడ చేర్చబడిం దనియు, మెకాంజికింగు గారు చెప్పిరి.

జర్మనీపై దాడి

లండను, నవంబరు 16:—

రాయలు విమానములు నిన్నరాత్రి జర్మనీ వాయువ్య దిక్కున దాడిచేసినట్లు తెలియవచ్చెను.

జపాను-అమెరికా

(88)

సంబంధముల పరిణామం

ప్రత్యేక జపానురాయబారి అభిప్రాయము

కురుసూగారు వెంటనే అధ్యక్షునితో మాట్లాడనుండుట

వాషింగటన్, నవంబరు 15 —

జపాను ప్రత్యేక రాయబారి యగు సబూరో కురుసూగారు యిచ్చటికి వచ్చెను. పత్రికలవారితో మాట్లాడుచు ఆయన యిట్లు చెప్పెను:—"నా పని యెంత కష్టమైనదో నే నెరింగియేయున్నాను. కాని నేను వచ్చిన పనిని సానుకూలము చేసుకొనుటకు మంచి అవకాశము కలదనియే నా ఉద్దేశ్యము."

జపాన్ రాయబారి అడ్మిరల్ నోమూరా గారును, అమెరికా ప్రభుత్వ ప్రతినిధులను విమానాశ్రయమువద్ద కురుసోగారిని కలిసికొని ఆహ్వానించిరి.

అందరుకలిసి పనిచేయవలెననుట

న్యూయార్కు, నవంబరు 15:—

జపాను అమెరికా దేశములు పరిష్కరించుకొనజాలని సమస్యలు బహుకొద్దిగా నున్నవని విమానములో యిచ్చటికి వచ్చిన ప్రత్యేక జపాను రాయబారి కురుసోగారు నేడు పత్రికలవారితో చెప్పిరి. వెంటనే తాను వాషింగ్టను వెళ్లుచుండెనని కురుసోగారు చెప్పిరి. శాంతి యేర్పడు నవకాశములు కలవాయని యడుగగా, ప్రస్తుత స్థితిగతులలో ఒక్కడు ప్రయత్నించిన కలుగు ఫలితము తక్కువనియు, అందరము కలిసి శాంతికై ప్రయత్నింపవలెననియు కురుసోగారు చెప్పిరి.

వెంటనేరూజువెల్టుతో మాటలాడును

లండన్, నవంబరు 15:—

త్వరలో ప్రెసిడెంటు రూజువెల్టుకును, ప్రత్యేక జపాను రాయబారి కురుసోగారికిని సమావేశము జరుగనున్నది. కురుసోగారు ప్రెసిడెంటు రూజువెల్టు వ్యక్తిపరమగు నొక లేఖను తీసుకొనిపోవుచుండుటచేత వాషింగ్టను చేరగానే ప్రెసిడెంటు రూజువెల్టును ఆయన చూడగోరునని తెలియుచున్నది.

వాషింగ్టన్‌లో అభిప్రాయములు

వాషింగ్టన్, నవంబరు 15:—

అమెరికా సం॥ రాష్ట్రాలవారు బుకాయించుచున్నారా లేక యుద్ధములోనికిదిగు సంకల్పములోనున్నారాయని కనుగొనుటప్రత్యేక జపాను రాయబారి పనియైయుండునని దూరప్రాచ్యమునుండి వచ్చిన కడపటి వార్తలు తెలుపుచున్నవి. జపాను బుకాయించుచున్నదని కురుసోగారు అభిప్రాయపడుచో జపాను అన్యదేశాక్రమణమునకు గడంగును. బుకాయించుటలేదని కురుసోగారు తలచుచో జపాను మాట్లాడకుండనూరకుండును. ఈ మాటయే నిజమగుచో జపాను దురాక్రమణకు గడంగు అవకాశములేదు. ఎందుకనగా అమెరికా తన నిర్ణీతకార్యక్రమమునకు కట్టుబడియుండును. జపాను అనర్హమైన పనికి గడంగుచో ఆర్థిక చర్యలుగైకొని జపానును స్తంభింపజేయుటకు అమెరికా సిద్ధముగా నున్నది. జపానుపై అమెరికా గైకొన్న ఆర్థిక చర్యలను సడలింపజేయుటకు కురుసోగారు వచ్చియున్నచో, ఆయన రాకపూర్వమె ఆయన యే ఉద్దేశ్యముతో వచ్చెనో ఆ కార్యము భగ్నమయ్యెనని సంగతి సందర్భములు తెలిసినవా రనుచున్నారు.

శ్రీబికనీరు మహారాజు

ఈజిప్టు పార్లమెంటులో హాజరగుట

లండన్, నవంబరు 15:—

నేనల తనిఖీచేయటానికిని పరిస్థితులు గమనించటానికిని మధ్యప్రాచ్యానికి వచ్చిన శ్రీ బికనీరుమహారాజావారు యీ దినం (శనివారం) ఈజిప్టు పార్లమెంటు సమావేశానికి హాజరైరి.



బ్రిటిషువారికి చిక్కిన జర్మను పైమానికుడు

కాకససు ప్రవేశించుటకు జర్మనుల విశ్వప్రయత్నం

క్రిమియాలో కర్చ్ పట్టుకొనుటకై బ్రహ్మాండమగు యుద్ధము సాగుచున్నది

రషియనులు వెనుకకు పోకుండ పోరుచున్నారు

నల్లసముద్రములో రషియను నౌకాదళమున కుపద్రవపరిస్థితి

క్రిమియాలో తూర్పుకోస్తాలోనున్న కర్చ్‌ప్రాంతమును వశపరచుకొని అచ్చటి నుండి 6 మైళ్ల దూరము సముద్రముపైనాటి కాకససు ప్రవేశించుటకు జర్మనులు తొందరపడుచున్నారు. కర్చ్‌ప్రాంతములో చాలాచోట్ల జర్మను కాల్బలములు, టాంకులదళములు కనుపించుచున్నవి. రషియనులు జర్మనులకు దారియొప్పగకుండ పోరుచున్నారు. జర్మను లెంత తొందరపడుచున్నను కర్చ్ సులభముగా పడిపోవునని తోచదు.

కాని కర్చ్ మొదలగు నల్ల సముద్రతీరపు రేవులలోని, విమానాశ్రయములు జర్మను వశమగుచో జర్మనువిమానము లా సముద్రములోని నౌకాదళముపై దాడులు జరుపుచుండగలవు. తద్వారా ఉపద్రవకరమగు పరిస్థితి ఏర్పడును.

జర్మను ప్రకటన

బర్లిను, నవంబరు 15:—

క్రిమియా తూర్పు కోస్తాలో కర్చ్‌వద్దను పడమటి కోస్తాలో నున్న పెబాస్టపూలు వద్దను, రషియనులు చాలా గొప్పగా ప్రతిఘటించుచున్నను జర్మనుసేనలు చొచ్చుకొని క్రమముగా ముందుకు పోవుచునేయున్నవి. అని జర్మను సైనికాధికారవర్గము ప్రకటన వెలువరచెను.

స్టాకుహోం, నవంబరు 15:—

స్వీడెను ప్రముఖుల అభిప్రాయము:—

కర్చ్‌పట్టణముపైకి శత్రువురాకుండ రషియనులు సంరక్షించుచున్న విగ్రహచూపిన జర్మనుల యావత్ప్రయత్నము భగ్నము కావచ్చునని తోచుచున్నది. జర్మనులు కాకససుకు పోవుటకు తొందరపడుచున్నారేగాని కర్చ్ అంతతొందరగా పట్టుపడుననుకొనుటకు వీలులేదు. రషియను ప్రతిఘటనము చాలా ఎక్కువగానున్నదని జర్మను ప్రకటన అంగీకరించుచున్నది.

క్రిమియా యుద్ధపరిస్థితినిగురించి అన్నాలిస్టు ఇట్లు వ్యాఖ్యానము చేసెను. "కాకససు ప్రవేశమే జర్మనులయోచన. క్రిమియాలోనున్న విమానాశ్రయములనుండి బయలుదేరి జర్మను విమానములు కాకససులోని టామన్‌స్కాయా అనాపాలమీద బాంబులు వేసినవి.

నల్లసముద్రములోని రషియను నౌకాదళమునకపాయము

నల్లసముద్రపురేవులదగ్గరనున్న క్రిమియా విమానాశ్రయములలో జర్మనువిమానములు స్థిరపడుచో, నల్లసముద్రములోని రషియను యుద్ధనావలను ముంచుటకు ప్రారంభించును. నల్లసముద్రతీరమునన్నున్న సెబాస్టపూలు మొహూసిమ్కు, టర్పు ఇవి మూడును గూడ జర్మనులకు వశమగుచో ఆ సముద్రములో రషియనుయుద్ధనావలకు పెట్రోలు నింపుకొనుస్థలము ఒక్క బాటూం మాత్రమే మిగులును. ఇచ్చటి రషియను యుద్ధనావల నీరీతిగా నిరాధారమొనరించుట హిట్లరు సంకల్పము.

తమ నౌకాదళముపై జర్మను విమానదాడులు జరుగునని భయపడి వాటిని ఎదుర్కొనుటకుగాను రషియనులు బ్రిటను తమకు పంపిన ఫైటరువిమానములను కేంద్రీకరించియుంచినారు. ఈ విమానములకు చోదకులు రషియనులే.

రషియనులు ఖాళీచేసిపోవుచున్నారా?

కర్చ్ ఖాళీచేసి రషియను సేన కాకససుకు పారిపోవుచున్నదని జర్మనులు బయటపెట్టిన. వార్తయొక్క నిజానిజములనుసరించి బ్రిటిష్ ప్రభుత్వాధికారులద్వారా ఏమియు తెలియుటలేదు.

కర్చ్ నుండి కాకససుకువరకు గల సముద్రముయొక్క వెడల్పు ఆరుమైళ్లకన్న తక్కువయుండ దనియీ దేశభాగముయొక్క పెద్దపటమును పరిశీలించిన తెలియును.

నల్లసముద్రతీరమునన్న కర్చ్ ద్వారా అజోవు సముద్రమును ప్రవేశించుటకు 100 గజముల వెడల్పుగల సముద్రమార్గముగలదు. దీనిలోతు 23½ అడుగులు మాత్రమే.

కర్చ్ నుండి కాకససులో ప్రవేశించుచోట సముద్రములోతు చాలాదూరంవరకు 5 అడుగులు మాత్రమే.

ఇంత లోతులేని చోట జర్మను సైనికులను కొనిపోవు నావలు నడిచుట కష్టము. చిన్నచిన్న బోట్లనుమాత్రమే ఉపయోగించవలసి యుండును. ఈ చిన్నబోట్లు జర్మను సైనికులను జేరవేయుటకు చాలా ఆలస్యమగును.

మాస్కోరంగంలో రషియనుల తిరుగుదాడులు

జర్మనులు ఖైదీలుగా పట్టుబడిరి

లెనిన్‌గ్రాడువద్ద ఆకాశసైనికుల చర్యలు

ఫిన్లాండు సేన ప్రాతసరిహద్దును ఇంకను దాటలేదు

మధ్యరంగంలో మాస్కోవంకకు పోవుచున్న జర్మనుసేనలను నిలువరింపజేసిన రషియను లిప్పుడు పెద్దయెత్తున తిరుగుదాడులు ప్రారంభించిరి. ముఖ్యముగా కాలినినువద్ద తిరుగుదాడి చాలా భీషణముగా నున్నది. అనుకొన్నసమయమునకు మాస్కో పట్టుకొనజాలక పోవుటకు వాన బురద కారణమని జర్మనులు చెప్పుచున్నారు. బురదలో తమ టాంకులు నడువగలుగుటలేదని వారొప్పుకొనిరి.

ఉత్తరరంగమున కరేలియాలో ఫిన్లాండు సరిహద్దులో ఒకచోటజరిగిన పెద్ద యుద్ధములో జర్మనుసైనిక నష్టము 5 వేలు. ఫిన్లాండుసైనికులు తమదేశపు ప్రాతసరిహద్దును ఇంకను దాటలేదు.

లెనిన్‌గ్రాడు సమీపమునున్న జర్మనుసేనలవెనుక యంత్రనిపుణులైన రషియను సైనికులు ఆకాశగోడుగులతో దిగి అల్లకల్లోలము చేయుచున్నారు.

దక్షిణరంగంలో డాన్‌నదీ ప్రదేశములో జుయేకవాను పట్టుకొనుటకు జర్మనులైదుమార్లు ప్రయత్నించి విఫలమనోరథులైరి.

వాతావరణస్థితి-జర్మనుల భయము

లండను, నవంబరు 15:—

పట్టుబడిన ఒక జర్మను సైనికాధికారి జర్మను రేడియోద్వారా యిట్లు ప్రసంగించెను:—

"రషియాలో వాన మంచు విపరీతముగా నుండుటవల్లను సాధారణముగా జనవరిలో ప్రారంభమగు చలిగాలులు ఈలేప ఇప్పుడే వీచుచుండుటవల్లను ఇక జర్మనుసేనల పురోగమనము మందగించును. శీఘ్రముగా కొనసాగుటకు వీలుండదు. జర్మనులు చాలా గొప్ప సహనశక్తి కనబరచిననే విజయము గాంచ గలుగుదురు."

మధ్యరంగం

మాస్కో, నవంబరు 15:—

ఒక్క క్రిమియాలోతప్ప తక్కిన అన్నిచోట్లను విజయము చేకూరెనని రషియను రేడియో యిట్లు ప్రకటించినది:—

"మధ్యరంగంలో మాస్కోకు 110 మైళ్ల దక్షిణమునున్న టూలావద్ద జర్మను సైనిక నష్టము దినదినము హెచ్చుచున్నది. ఈపట్టణము పట్టుకొనుటకును, అది వీలుకానిచో పట్టణమును చుట్టుకొని ఉత్తరమునకుపోవుటకును జర్మనులూహించిరి. కాని ఈరెండు ప్రయత్నములలో ఏదియు ఫలవంతముకాలేదు.

కాలినినువద్ద గొప్ప యుద్ధము

మాస్కోకు ఉత్తరమునన్న కాలినినులో రషియనులు తీవ్రముగా తలపడి జర్మనులను వెనుకకు నెట్టివేయుచున్నారు. ఇచ్చటి జర్మను సేనకు సప్లయిలను కొనివచ్చు మోటారుశకటములపంక్తులను రషియనువిమానములు ధ్వంసముచేయుచున్నవి.

రషియనుల తిరుగుదాడులు: జర్మను ప్రకటన

లండన్, నవంబరు 15:—

మాస్కోవంకకుపోవు జర్మను సేనలపై రషియనులు అనేకటాంకులతోను ఫిరంగులతోను దాడులుసాగించినట్లు జర్మనుసైనికాధికారవర్గము వెలువరిచిన ప్రకటన యొప్పుకొనుచున్నది. కాని ఆ తిరుగుదాడులు మరలింపగలిగినట్లు తెలుపుచున్నది. ఈ రంగముకొన్నిచోట్లకు క్రొత్త జర్మను సైనికదళములు కొనిరాబడినవనియు, రషియను సేనపై అవి దాడుల సాగించుచున్నవనియు ఆప్రకటనలో కలదు.

చాలామంది జర్మను ఖైదీలు

మాస్కో, నవంబరు 15:—

చాలా మంది జర్మనుసైనికు లీరంగములో ఖైదీలుగా పట్టువడినట్లు రషియను ప్రకటనలో కలదు. ఈఖైదీలు మానినబట్టలతో రాడిలవలెనున్నారుగాని సైనికులవలెలేరట. "చలికాలపు దుస్తులు మాకులేవు. పోరి పోరి అలసిపోయితిమి. ఈయుద్ధము వల్ల తమకు లాభంకలుగునని జర్మను ప్రజలుకలలోనైనను నమ్ముటలేదు." అని ఆ ఖైదీలు మొత్తుకొనిరి.

జర్మనుల ఆఖరు ప్రయత్నము

ఇంతవరకు కలిగిన అపజయములకు జంకక జర్మనులు క్రొత్తటాంకుదళములను తెప్పించి చలికాలము ముదురకముందు మాస్కోను పట్టుకొనుటకు ఆఖరు ప్రయత్నము చేయనున్నారు. ఇప్పటికే చలికాలము భరించరానిదిగానున్నది. బురదవల్ల జర్మనుటాంకుల గమనము త్వరలో ఆగిపోవునని ఒకరషియను పత్రిక చెప్పినది. జర్మనులు కందకములు త్రవ్వుకొని స్థిరపడకుండ జాగ్రత్తపడుటకుగాను మంచుగడ్డల మీద నడువగల రషియను సైనికదళములను వినియోగించవలెనని యీ పత్రిక సలహా.

"మాస్కోకు వాయవ్యమున నున్న వాల్కలాంస్కువద్దను, నారాఘామిస్కువద్దను గూడ రషియనుల తిరుగుదాడులు ప్రబలముగనున్నవి. ఒక్కొక్కగంట గడచిన కొలదిని వాటి తీవ్రత హెచ్చుటవల్ల జర్మనులు నిలువజాలక క్రొత్త సైనికదళములను తెప్పించుకొనుచున్నారు.

గురువారం జర్మనుకాల్బల సైనికదళములు టాంకులసహాయముతో, ఒకచోట తెగబడగా జఖరినుగారి నాయకత్వమునన్న రషియను సైనికదళములు అడ్డుపడి నిలువరించినవి.

ఉత్తరరంగము - రషియను ఆకాశభటులు

ఉత్తరరంగములో లెనిన్‌గ్రాడువద్ద రషియను సైనికులు జర్మనుసైనిక పంక్తులవెనుక ఆకాశగోడుగులతో దిగి అల్లకల్లోల మొనరింపజూచిరి. జర్మను లుపయోగించుచున్న టెలిఫోను తీగలను త్రెంపుటకు మొదలుపెట్టిరి. ఆకాశమునుండి దిగిన యీ రషియను సైనికులలో చాలామంది యంత్రశాస్త్రము ఆమూలాగ్రముగా ఎరిగిన సమర్థులు. పీరి వందలాది పట్టుకొనినట్లు జర్మను ప్రకటనలో నున్నది.

లెనిన్‌గ్రాడుకు తూర్పున యుద్ధము జరుగుచున్నది. ఫిన్లాండు సైనికు లీ యుద్ధములో పాల్గొనుటలేదు. ఇచ్చటకు వచ్చు జర్మనుసప్లయిలను రషియనులు నాశనము చేయుచున్నారు.

ఫిన్లాండు సైనికులు ప్రాతసరిహద్దును దాటలేదు

లెనిన్‌గ్రాడున కింకను ఉత్తరమున ఫిన్లాండు సరిహద్దువద్ద 10 రోజులనుండి యుద్ధము తీవ్రముగా సాగుచున్నది. ఇచ్చట గాయపడినట్టియు మరణించినట్టియు జర్మను సైనికుల సంఖ్య 5 వేలకు తక్కువయుండదు. చాలా టాంకులను ఫిరంగులను జర్మనులు కోల్పోయిరి.

రైబాచినుండి మూర్మాన్‌స్కు కోస్తా చేరుకొనుటకు ఫిన్లాండుసైనికులు జర్మను సైనికులుకలసి చేసిన ప్రయత్నము లన్నియు విఫలమైనవి. ఈచిన్న శత్రుసైన్యపు నిరువదింటిని రషియను లీప్రాంతములో ముంచివేసిరి. కరేలియాలో విజృంభణముగా దాడి సలుపుటకు శత్రువు సిద్ధముగా నుంచుకొన్న ఫిరంగుల పంక్తులను రషియనులు వరుసపెట్టి నాశనము చేసిరి.

స్టాకుహోం, నవంబరు 15:—

రషియా ఆక్రమించుకొనకముందు ఫిన్లాండు దేశమునకుండిన సరిహద్దును ఫిన్లాండు సైనికు లిప్పు డింకను దాట లేదనియును

(2 వ పేజీ చూడుడు)

దూరప్రాచ్యమున యుద్ధమేఘములు

స్థితిగతులు విషమించుచున్నవి

జపాను పార్లమెంటు సమావేశ ప్రారంభము

టోకియో, నవంబరు 15:—

ప్రస్తుతస్థితిగతులను విచారించి, తగిన చర్యలు గనుటకుగాను జపాను పార్లమెంటు నేడు సమావేశమయ్యెను. ఈసమావేశము 5 రోజులు జరుగును.

సభలో చాల ముఖ్య నిర్ణయములు గావింపబడును

రూటరు డిప్లమాటిక్ విలేఖరి ఈ విధముగా వ్రాయుచున్నాడు:—

జపాను పార్లమెంటు అవసరసమావేశము నేడు ప్రారంభమైనది. ఇది 5 రోజులు జరుగును. జపాను భవిష్యత్తుకు సంబంధించిన ముఖ్య నిర్ణయములను ఈసభగావింపనున్నదని టోకియో నుండి వర్తమానమొచ్చినది. రేపో లేక పోయినరమునాడో ప్రధాని జనరల్ టోజోగారు మంత్రివర్గ నిర్ణయములను సభకారికెక్కుక పరచి వానిని అంగీకరింపవలసిన దని కోరుచు పెసిఫిక్‌లో యుద్ధము జరుగవలెనా లేక శాంతి ఏర్పడవలెనా అను విషయము సభవారి నిర్ణయముపైనా ఆధారపడును. తీవ్రప్రచారమువలన జపానుప్రజలను యుద్ధోన్ముఖులుగావేసిరి. దేశమునకు అపాయము ఉపస్థితమైయున్నది.

పెసిఫిక్‌లో యుద్ధమునకు అమెరికా సిద్ధముగానున్నదని ఈ 10 రోజులలో గావింపబడిన ప్రకటనలవలన తెలియుచున్నది. జపానువారు యథేచ్ఛగా తమ ఆశయములను నెరవేర్చుకొనుటకు అమెరికావారెంతమాత్రము అంగీకరింపరని స్పష్టమైనది. ఇందుకుతోడు చర్చిలుగారుగూడ మానరు పశాను ఉపన్యాసములో జపానుకు హెచ్చరిక గావించియుండెను. జపాను మంత్రివర్గము గావించిన నిర్ణయములు అమెరికా, బ్రిటనులకు ప్రత్యుత్తరముగా తలపడబడవలెను. ఇదివరకే అపరిమితముగానున్న యుద్ధవ్యయము మూడితలు చేయబడెను. మరియు త్రొత్తవారిని సైన్యములో చేర్చుకొనుటకు జపాను మంత్రివర్గమువారు నిర్ణయముగావించిరి. కనుక దూరప్రాచ్య స్థితిగతులు చాలా అధ్వాన్నమైనవని చెప్పక తప్పదు. ఐనను జపానువారు ఈ హెచ్చరికలను పెడచెవిని బెట్టి పెంకిగా తమ పాలిసీనే అవలంబింతురని లండనులో అధికారవర్గమువారు తలచుటలేదు. ఈ పాలిసీనే జపానువారు అవలంబించుచో జపాను చెనుకకుపోవుటకు వీలులేని స్థితి యేర్పడును. ఇట్లుజరుగుచో ఫలితములు అత్యంత శోచనీయముగా నుండును. చర్చిల్ అభిప్రాయమే బ్రిటిషు ప్రజల అభిప్రాయము. అదియేదన, దూరప్రాచ్యములో యుద్ధము జరుగవలెనని బ్రిటెను కోరుటలేదు. ఐన, యుద్ధము తప్పనిచో సంతోషపూర్వకముగా యుద్ధములోనికి ప్రవేశించుట తప్ప బ్రిటెనకు వేరుమార్గములేదు.

జపానులో ఆస్ట్రేలియా రాయబారి అభిప్రాయము

సిడ్నీ, నవంబరు 15:—

జపానులో ఆస్ట్రేలియా రాయబారిగానున్న సర్ జాన్ లాతామ్‌గారు నేడిచ్చటికి వచ్చెను. సమాలోచనలకై ఈయన ఆస్ట్రేలియా పిలువబడెను బ్రిటిషుప్రజలను తీసికొనివచ్చు ఒక నావలో ఆయన ప్రయాణము చేసెను. జబ్బువలన ఆయన సింగపూరులో ఆగవలసివచ్చెను. ఆస్ట్రేలియాలో ఆయనకు ఆపరేషను జరుగవలసియున్నది. రాగానే సర్ జాన్ లాతామ్‌గారిట్లు చెప్పిరి:—పసిఫిక్‌లో యుద్ధము తప్పదని చాలమందితలచుచున్నారు. ఈసమయమున జోస్యముచెప్పుటెంతో ప్రమాదకరమో నేను గ్రహించుచున్నను, యుద్ధము తప్పదు వారి అభిప్రాయమును నేను అంగీకరింపజాలను ఆక్షరాజ్యములచే నూహింపబడని విజయములు ప్రజాప్రతినిధి రాజ్యములవారికి కలుగుటచేత ఇటలీ జర్మనీ ఒడంబడికలో తాము చేరుట పొరబాటుకదా యని జపానువారు తమ్ముదాము ప్రశ్నించుకొను స్థితి యేర్పడినది.

మలయాలోని జపానువారు తిరిగి వెళ్లుచుండుట

సింగపూరు, నవంబరు 15:—

మలయాలోని 450 జపానువారి నెక్కించుకొని జపాను స్టీమరు 'అసామామారు' మనీలాకు బయలుదేరివెళ్లెను. ఇనుము, తగరగనులలో పనిచేయువారు చాలమంది యిందులో నుండిరి. మరియు తేయాకుతోటలవారు, పల్లెవారు, వర్తకులు మున్నగువారు గూడ నుండిరి. మనీలాలో యింకకొంతమంది జపానువారి నెక్కించుకొని ఈ నావ జపానుకెళ్లును.

కర్నూలు మహిళాసమాజమువారి చతుర్థవార్షికోత్సవము గత శనివారము జరిగినప్పుడు తీయబడిన ఛాయాపటము. అధ్యక్షురాలగు శ్రీమతి రాజం శివరామకృష్ణన్‌గారి సతి మధ్య నున్నారు.

విదేశములందు భారతదేశ ప్రచారము

శ్రీమతి కమలాదేవి ఉపన్యాసము

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, నవంబరు 14:—

కమలాదేవిగారు ఈరోజు వుదయం మెయిలులో మద్రాసునుండి బెజవాడవచ్చిరి. వుదయం 8 గంటలకు గాంధి పార్కునందు శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతను సభజరిగెను అందు కమలాదేవిగారు ఇట్లు వుపన్యసించిరి. విదేశములయందు భారతదేశమును గురించి తెలిసినవారులేరు. ఎదోకొద్దిమంది రాజకీయ నాయకులలో మాత్రం తెలుసును. అమెరికాలో మాత్రం బాగా తెలుసును. బ్రిటీషు ఎం. పార్లిమెంటరు కొత్తగా వెళ్లినప్పుడు అచ్చట సభలో ఇండియా విషయమును గురించి అడుగగా వారు ఏదో వంకజబాబులు చెప్పిరి. మరియొక వుద్యోగిని ఒకసభలో జవహర్‌లాల్‌గారు మొదలగువారు ఎందుకు జైలులో వుంచారనగా జవ్వారిలాల్‌గారు ఇదివరకు జైలులోవున్నప్పుడు చాలా మంచి పుస్తకం వ్రాశారు. ఇప్పుడు అంతకంటె మంచి పుస్తకం వ్రాయుదురని చెప్పగా ఇంగ్లండువంటి గల వర్తకులనందరిని జైలులో నుంచిన మంచిదిగదా అనిరి. తరువాత బ్రిటీషుమంత్రివర్గములో ఒకరగు డఫ్‌కూపరుగారు ఇంగ్లండువచ్చి ఇండియాలో గాంధిగారు సాజీజను నిరసించి ఇంగ్లండును సహకరించుచున్నారని చెప్పిరి. అప్పుడు ఆ విషయం రుజువుచేయమని నేను కోరగా వైస్‌రాయి గాంధిగారలకు జరిగిన లేఖలనల్ల చెప్పుచున్నామని చెప్పిరి. దరిమిలా ఒకరు ఇండియాలో 30 సం॥ వుద్యోగముచేసి వుద్యోగి వుపన్యాసము ఇవ్వబోవుచున్నారని ప్రచురించిరి. ఆ సభలో నే నడిగిన ప్రశ్నలకి ఆయన నేను ఇండియాలో వుద్యోగముచేయలేదనిరి. ఇక ఇటులకాదని ఇండియన్నదే అమెరికా ప్రచారమునకు పంపవలెనని నిశ్చయించుకొని పిరోజషాగారిని పంపిరి. వారు తాము కాంగ్రెసు నాయకుడనని యు, తమకు ఇండియాలో అన్నిసౌకర్యములు గలవనియు హిందూదేశ కాంగ్రెసు యుద్ధమందు ఇంగ్లాండుకు సహాయముచేయ నిశ్చయించిరని చెప్పిరి. దానిని ఖండించుచు తాము మాట్లాడితి మనిరి. తరువాత రామన్ అనువారిని అమెరికాపంపిరి. వారున్నూ కాంగ్రెసు లీడరునని చెప్పి అన్ని అనకతవకలు చెప్పిరి. దానిని నేను ఖండించగావారు. తాము రైటిస్టులమనియు, నేను లెఫ్టిస్టునని యు రైటిస్టులు యుద్ధములో ఇంగ్లాండు కనుకూలమనియు లెఫ్టిస్టులు వ్యతిరేకులనియు చెప్పిరి. గవర్నమెంటువారు ఇటులప్రచారముచేయుచున్నారనిరి. చైనాను గురించి మాట్లాడుచు చీనావారు జపానును ఇంతవరకు జయించలేకపోవుటకు కారణం వారు ఆయుధములు లేకపోవుటయే. జపానువారుచేయు బాంబింగుకు వారు తట్టుకొనుట బాగా నేర్చుకొన్నారు. అందువలన వారు నశించలేదు. యూరపులో వూరికే నాశనమై పోవుచున్నారు. యుద్ధానంతరం ప్రపంచమునకు దారి చూపించవలసినవారు ఇండియా చీనాదేశములవారే అయివున్నారు. వీరికి దయ దాక్షిణ్యము ధర్మసూత్రములు గలవు గనుక వీరే ప్రపంచమునకు దారి చూపగలరని చెప్పిరి.

తరువాత కాళేశ్వరరావు పంతులుగారు ఉపన్యసించుచూ, ముఖ్యముగా మన దేశమందు హిందూ మహమ్మదీయ ఐక్యత కలుగవలెను. మనలో మన విభేదములు మాని కాంగ్రెసును అందరు బలపరచవలెను. ఈ యుద్ధమందు బ్రిటీషువారు విదేశములందు ఇండియానుగురించి తబ్బుప్రచారముచేయుటను ఖండించుచూ ఉపన్యసించిరి. బెజవాడ మునిసిపల్ మాజీచైర్మెన్ కాకరపర్తి భావనారాయణగారు అభినందనములతో సభ ముగించబడెను.

రాజకీయఖైదీల విడుదల

మంగళవారం సుముఖమైన ప్రకటన జరుగవచ్చు

న్యూఢిల్లీ, నవంబరు 16:—

నిన్న, యివ్వాళ అసెంబ్లీకి సెలవుకావటంతో సభ్యులందరు రాజకీయఖైదీల విడుదల గూర్చి అంతవరకు తెలిసిన విషయములను చర్చించుటానికవకాశం కగిలింది. వైటుహాలు ఉత్తరులకోసం కొంచెం ఆగవలసివచ్చినా మంగళవారంనాడు అసెంబ్లీలో సుముఖమైన ప్రకటన జేయటానికి అవకాశం ఉంటుందనే నమ్మకం తోస్తున్నది.

(ఆ. ప్రె.)

అ. భా. మస్లింలీగు

వర్కింగుకమిటీ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 16:—

అ. భా. మస్లింలీగు కౌన్సిలు వర్కింగు కమిటీ యీఉదయం యం. ఏ. జిన్నాగారి అధ్యక్షతనుసమావేశమైనది. 22 మంది సభ్యులకు 14 మంది హాజరైరి. ముఖ్యంగా రానివారు పంజాబు బెంగాలు ప్రధానులు.

ఈ సమావేశంలో యితరవిషయాలతో బాటు బెంగాలుప్రధాని ఫజిలుల్‌హకుగారు పంపిన సమాధానం చర్చించెదరు. దేశంలో జరుగుతున్న రాజకీయ అంశాలనుగురించిన్నీ చర్చింతురు.

జబ్బుగావుంటే విడుదల

ఆగ్రా, నవంబరు 15:—

ముకుందసింగుగారు, ఆగ్రా సెంట్రలు జెయిలులోను సెక్యూరిటీఖైదీగా నున్నవారు న్యూమోనియాతో చాల ప్రమాదకర మగు స్థితిలో నున్నారు. కావున విడుదలచేయుచున్నట్లు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

భీమవరం హిందీప్రేమీమండలి

భీమవరం, నవంబర్ 10:—

భీమవరం 'హిందీప్రేమీమండలి' యాజమాన్యమున నిన్న భీమవరం 'వెల్‌కంటాకీస్' హాలునందు, డిస్ట్రిక్టుమునసబుగారైన, శ్రీ. డి. గోవిందరాజులు నాయుడుగారి అధ్యక్షతను హిందీమహాసభ సలక్షణంగా జరిగినది. బీహారు వాస్తవ్యులు, దక్షిణ భారత హిందీ ప్రచారకసభ ప్రచారక కార్యదర్శిగారైన శ్రీ పండిత దేవదూత విద్యార్థిగారు, శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, శ్రీ ఉన్నత గోపాలకృష్ణయ్యగార్లు, ఇంకా మరికొందరు ప్రముఖులుకూడ సభి కరుదెంచిరి. చుట్టుప్రక్కల గ్రామములనుండి, హిందీ భాషాభిమానులు, దేశాభిమానులు సభ నలంకరించిరి.

శ్రీ దేవదూత విద్యార్థిగారు మాట్లాడుచూ, తాము, దక్షిణదేశమునకు వచ్చి ఇరువది ఏండ్లకుపైగా అయిందనీ, తమిళదేశములోనూ, కేరళదేశంలోనూ కూడ, పలు ప్రాంతాలలో, తాము హిందీప్రచార నిర్వహణంగావించామనీ ఆంధ్రదేశానికి రావడం ఇదే మొదటిసారనీ, ఆంధ్రులయొక్క పరిచయ భాగ్యంచేసుకొనే అవకాశం ఇదివరకటి దాకా చిక్కలేదనిచెపుతూ, ఆంధ్రదేశానికి బీహారుకు ఉన్న సామ్యాలుచెప్పి, ఆంధ్రదేశములో హిందీవ్యాప్తిని గురించి ప్రశంసించారు. ఆంధ్రులు రాష్ట్రవాదము దేశభక్తిని సమన్వయంచేసుకొనిప్రవర్తిస్తారనిరి. స్వాతంత్ర్య సంపాదనాప్రయత్నంలో హిందీ భాషావ్యాప్తికూడ, ఒకముఖ్యమైన రంగమై ఉన్నది. కాబట్టి వారందరూ కృషిచేసి, వృద్ధిలోనికి తేవలసిందని కోరుతున్నాను అని చెప్పిరి.

తర్వాత హిందీనాటకం, సూర్జహాన్ ప్రదర్శించారు.

హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి, యోగ్యతాపత్రములు బహుమతులు, యం. సామ్యూయేల్‌గారు ఇచ్చినారు.

మాస్కో యుద్ధం

(1-వ పేజీ తరువాయి)

సారాకాకు దక్షిణమున మూర్మాన్స్కు రైలు మార్గమును ఫిన్లండు సైనికదళములు భేదించినట్లును స్వీడెనుదేశ ప్రముఖులకు తెలియవచ్చినది.

ఫిన్లాండు జర్మనుపక్షమునే యుండును

ఫిన్లండు బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రముల మాటవినక, జర్మనుల మాటవిని తుదివరకు రష్యాతో యుద్ధముసాగించి తీరుననియు జర్మనులకు ధైర్యము కలిగినది. ఫిన్లండు, బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములకు పంపిన ప్రత్యుత్తరముకు స్వీడెనుదేశపు పత్రికలు హర్షించుచున్నవనియు దానినిపట్టిఫిన్లండు రష్యాతో యుద్ధముసాగించుట స్వీడెనుకు సమ్మతమేననియు జర్మను లూహించుచున్నారు.

దక్షిణ రంగం

మాస్కో, నవంబరు 15:—

దక్షిణరంగంలో డాన్‌నదీ ప్రదేశములో జుయేకవాలో జర్మనులు మొట్టమొదట కొంచెము విజృంభణము చూపిరిగాని గట్టిగా లెక్కన రష్యను రౌతులు వారినిచిందరవందరచేసి, నదిలోనికి పరుగెత్తించిరి. జర్మను లంతటితో ఊరుకొనక మరల జుయేకణ పట్టణముపై పడిరిగాని మరల రష్యనులు వారిని నదిలోనికి త్రోలివేసిరి.

యుద్ధస్థితినిగురించి వ్యాఖ్యానము

యుద్ధస్థితినివర్ణించుచు అన్నాలిస్టు ఇట్లు వ్రాయుచున్నాడు:—

"గతవారముకన్న ఇప్పుడు రష్యనులకు పరిస్థితు లనుకూలముగా నున్నవి. ఈవారములో ఒక్కగొప్పవిజయముసైనను జర్మనులుసాధించలేదు. లెనిన్గ్రాడువద్ద టిఖ్వినును పట్టుకొనజర్మనుసైనికులు ఫిన్లాండు సైనికులను సంబంధించినట్లు జర్మనులుచేసిన ప్రకటన అబద్ధమనియుటిఖ్విన్ పట్టువడలేదనియుమరునాడు రష్యన్లు చేసిన ప్రకటనవల్ల విదితమైనది. రష్యాలో వాతావరణస్థితి చాలా అననుకూలముగానున్నదని బ్రిటిషుప్రభుత్వాధికారులు తెలిపిరి. మాస్కోవంకకు తమ పురోగమనము శీఘ్రముగా కొనసాగనందు కొకకారణము తెలుపుటకై జర్మన్లుగూడ ఈ సంగతి యొప్పుకొనిరి. అనకొన్నతే శీఘ్రముగా మాస్కోను ఎందుకు పట్టుకొనలేదని ఇతరులడిగి పోరుదని హాన మంచు తమకు అడ్డురచ్చిన దని జర్మనులు ప్రకటించుకొనుచున్నారు. రష్యాలో ఉన్నంత చలి జర్మనీలో ఎచ్చటను లేదట. జర్మను సైనికుల బూటులకు బురదఅంటుకొనుటవల్ల త్వరగా నడవలేకుండనున్నారట జర్మను టాంకుల శకటములు ఊబిలో దిగబడిపోవుచున్నవని ఒకజర్మను ప్రముఖుడు చెప్పెను. వాన చలి జర్మనులకే ఆటంకముగా నున్నదిగాని రష్యను సైనికులు అతి తీవ్రమగు తిరుగుదాడులు సలుపుటకు అడ్డులేనుల లేదు. ఆ వాన చలి వారికి అలవాటు.

జర్మను విమానన్నష్టము

మాస్కో, నవంబరు 15:—

14 వ తేదీ 44 జర్మను విమానములు కూల్చబడెను. రష్యను నష్టము 10 విమానములు మాత్రమే. 15 వ తేది మాస్కో సమీపమున 4 జర్మను విమానములు కూలినవి" అని రష్యను ప్రకటన సంఖ్యలను వివరించుచున్నది.

బత్తులాపురం రైతుసభ

చిత్తూరుజిల్లా బత్తులాపురం రైతుమహాసభ 12 వ తేదీని శ్రీ గొట్టిపాటి సుబ్బరాయలుగారి అధ్యక్షతేను జరిగెను. శ్రీ రాటకొండ నరసింహారెడ్డిగారు సభను ప్రారంభించిరి. శ్రీ బొమ్మ హనుమంతుగారు పతాకోత్సవము జరిపిరి. మెట్టపంట శిస్తులు తగ్గించవలెననియు, రైతుసంఘముల ఉద్యమము బలపడవలెననియు ప్రబోధము జేయబడెను.

(ఒ. వి.)

భీమా కంపెనీలు పేదవారికే

వ్యాపారస్థులకు సత్యమూర్తిగారి సలహా

జుపిటరు భీమాకంపెనీ భవన ప్రారంభోత్సవము

మదరాసు, నవంబరు 15:—

జూపిటరు ఇంసురెన్సుకంపెనీ నూతనభవనముల ప్రారంభోత్సవమును నిన్నను బ్రాడ్వేలో ఎస్. సత్యమూర్తిగారు తెలిపిరి. నగరంలో వ్యాపారస్థులు అనేకమంది సభకు వచ్చియుండిరి. శాఖాకార్యాలయం మేనేజరు ఎస్. వెంకట్రామయ్యరుగారు అతిథులకు స్వాగతమిచ్చిరి. కంపెనీ మే. డైరక్టరులబోర్డు అధ్యక్షులతరపున మధురదాసు ద్వారకదాసుగారు స్వాగతోపన్యాసము నొసంగుచు, జూపిటరు జనరలు భీమా కంపెనీని 1919లో లేటుసేతు లాల్జీనారాంజీగారు ప్రారంభించి అగ్ని, నౌకాయానం, ప్రమాదాల భీములు చేయుచుండి, ప్రారంభదశలో దేశీయ కంపెనీలకుండే కష్టాలన్ని గడిచి, 1928 లో జీవిత భీమాకూడ ప్రారంభించి, యిపుడు సర్వవ్యాపారాలు గల దేశీయ కంపెనీలలో రెండవదిగ నున్నదనిరి. ప్రజలెక్కువగ యీ కంపెనీకితోడ్పడుచున్నందుకు కృతజ్ఞత దెల్పుచు సత్యమూర్తిగారిని భవనము తెరవగోరిరి.

సత్యమూర్తిగారు

సత్యమూర్తిగారు చన్నపట్టణానికి మరో అందమయిన భవనము చేకూర్చినందుకు కంపెనీవారి నభినందించిరి. ఈ కంపెనీవారు అగ్నిప్రమాదములు నౌకాప్రమాదాలు భీమా వ్యాపారము చాల సమర్థతతో చేయుచున్నారు. అదియే ఎక్కువచేయుటమంచిది. జీవిత భీమావ్యాపారం కూడా చేస్తే పేదవారికి సెలకో రూపాయి ప్రీమియం చొప్పున వుండే చిన్నపాలసీలు ఏర్పాటేయినా చేయాలని అన్ని భీమా కంపెనీలకు నేను సలహాచేయుచున్నాను. భీమా పరుపాయం గొప్పవారి కక్కరసేలేదు. పేదవారికే ఎక్కువ అవసరం అన్నవిషయం కంపెనీలు జ్ఞాపకంవుంచుకోవాలి. జూపిటరు కంపెనీ విదేశాలకు గూడా వ్యాపించి విదేశ కంపెనీల వ్యాపారం వశంచేసుకోవాలి. ఇప్పటి వ్యాపార పరిమాణంతో జుపిటరువంటి కంపెనీ తృప్తిపొందరాదు. ఇండియాలో జనరలు భీమా, వ్యాపారం 1939 లో 8 కోట్ల 87 లక్షలలో 1 కోటి 2 ల. మాత్రం దేశీయకంపెనీలలోనుంది. ఆ మిగతాదిమాత్రం విదేశ కంపెనీల కెందుకు పోనివ్వాలి?

ఇండియాకు స్వరాజ్య వస్తే అది అందరనుకునేకన్న త్వరగానే వస్తుంది. భీమా వ్యాపారమంతా ప్రభుత్వవశమవుతుంది. మీకంపెనీలన్ని మేనేజింగ ఏజెంట్లుగనే వుంటాయి ఆస్థిహక్కు ప్రభుత్వానిది తద్వారా ప్రజాది అవుతుందని నేను యిపుడే హెచ్చరించుచున్నాను. భీమా కంపెనీలు తమ వ్యవహారం ఖర్చులు తగ్గించుకోవాలి. బోనసులు తగ్గించినా ప్రీమియములు తగ్గించడం మంచిది. ఈ కంపెనీ బొంబాయి వయినా మదరాసువారిదైన భారతదేశ దిగానే భావించి పోత్సాహం చేయాలి బొంబాయివారికి మనమిచ్చునట్లు ఆతిథ్యం యిచ్చినట్లే మదరాసువారికి వారట్లు ఆతిథ్యం యివ్వాలని కోరుచున్నానని సత్యమూర్తిగారు తెలిపిరి. దీని స్థాపకులగు శ్రీ॥ శ్రీ॥ లాల్జీనారాయణజీగారు మహాకొద్దివారనియు, వర్తక ప్రముఖులనియు వర్తకులు సామ్రాజ్యస్థాపకులుగానుండ ప్రయత్నింపక, జాతీయవృద్ధికే కృషిచేయువారిగా నుండాలనిరి.

టి టి. కృష్ణమాచారిగారు లాల్జీనారాయణజీగారి పటమును తెరచుచు, వీరి చరిత్రయు, జూపిటరుచరిత్రయునొక టేయనియు దేశసేవచేయడం సత్యమూర్తిగారివలె రాజకీయాలలో పాల్గొనుపద్ధతొకటనియు, దేశీయార్థికాభివృద్ధికి తోడ్పడు టొకటనియు, నారాయణజీవంటివారు యీతెగకు చెందిన దేశభక్తులనియు, వారిదేశసేవ యిటువంటి సంస్థలద్వారా రూపం దాల్చునని యు, వారు ఆడంబరం లేక వెనుకనే యుంటారనియు, కావున రాజకీయాందోళన కన్న పరిశ్రమలందు స్వదేశీ ఉద్యమంలో పాల్గొనుట ఎక్కువ ఘనమనియు చెప్పిరి. సింధియా స్టీమరు కంపెనీ స్థాపించుటకు లాల్జీగారు ఆరోజులలో ఎన్నో రాజకీయయుద్ధాలు జరిపారనియు, పేదవారికే భీమా పరుపాయం ఎక్కువుండాలన్నమాట నిజమేనని యు, కాని ప్రభుత్వం యజమానులగ నుండి ప్రైవేటు కంపెనీలు కేవలం ఏజెంటులుగా మారడం అనేది ఎంతవరకు సమంజసమో తనకు తెలియదనియు చెప్పిరి. మన దేశం సొమ్ము యితరదేశాలకు వారి కంపెనీలద్వారా ప్రవహించిపోకుండా వుండేటందుకై స్థాపించబడిన యీ జుపిటరు కంపెనీ పేదవారికి సహాయంచేస్తు బాగుగ అభివృద్ధి పొందాలని కోరుతు, దీనిస్థాపించిన జాతీయోద్ధారకులగు శ్రీ॥ శ్రీ॥ లాల్జీగారు యువజనులందరికి ఆదర్శంగా నుండురనిరి. ఇది భారతీయ కంపెనీగనుక రాష్ట్రీయాభిమానం పొంతలేమిపెట్టుకొనక అందరు ప్రోత్సహించాలనిరి. తరువాత అతిథులందరు విందారగించి వెడలిపోయిరి.

మైసూరు దివాను ఎన్. మాధవరావుగారి సతి. మైసూరు స్త్రీల సభాధ్యక్షత వహించెను.

స్థానిక వార్తలు

మదరాసు జార్జిటవునులో తాతముతి యప్పనవిధియందు 3/48 నెం. యింటిలో ఊచిత పఠనమందిరం 19 వ తేదీ సాయంకాలం 5-30 గం. తెరువబడును.

మదరాసు ప్రధాన మేజస్ట్రీటుగారు

మదరాసు, నవంబరు 16:—

మదరాసు ప్రధాన ప్రెసిడెన్సీ మేజస్ట్రీటుగా జి. వెంకటేశ్వరన్ ఐ. సి. యస్. గారు నిన్నను చార్జీపుచ్చుకొనిరి. వి. యస్. రఘునాథరావుగారు ఉద్యోగంనుండి విరమించిరి.

ఏలూరులో సత్యాగ్రహము

ఏలూరు, నవంబరు 14:—

ద్వారకా తిరుమల నివాసులయిన శ్రీ కొంపల్లి చక్రవర్తుల వెంకటశేషాచార్యులుగారు నేటి సాయంకాలం 5 గంటలకు పోస్టాఫీసు వద్ద సత్యాగ్రహమొనర్చిరి. వారు సత్యాగ్రహమొనర్చుటకిది 3వ పర్యాయము. వారిటీవలనే జెయిలునుండి విడుదలయియుండిరి.

శ్రీ శేషాచార్యులుగారు వెంటనే అరెస్టు చేయబడి లాకప్‌నం దుంచబడిరి. (స్వ.వి.)

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, నవంబరు 15:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(త్రొత్త ఎప్రిల్ మే 1942)	232-4-0
ఉప్రా	(డిసంబరు-జనవరి)	196-4-0
,,	(మార్చి-1942)	187-8-0
బెంగాల్	(డిసంబరు-జనవరి)	142-0-0
,,	(మార్చి-1942)	145-8-0
,,	,, అత్యధికధర	236-0-0
,,	,, అత్యల్పధర	231-8-0

భారత సంస్థానాల ప్రజల స్థాయిసంఘసభ ముగియుట

మైసూరు కాంగ్రెసు నాయకులు మహాత్మునితో మాట్లాడుట

వార్ధా, నవంబరు 15:—

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారధ్యక్షతను సభ నేటితో ముగిసింది. ఈసభ రెండు రోజులు జరిగింది. "ఈ సభలో మామూలు వ్యవహారాలను సంస్థానాలప్రజలర్థితినిగురించి చర్చ జరిగింది. ఉత్తర హిందూస్థానంలో చాలా సంస్థానాలలో ప్రజలకు పౌరసత్వపు హక్కులు లేనేలేవు" అని కార్యదర్శి వ్యాసుగారు చెప్పారు.

మైసూరుస్టేటు కాంగ్రెసు నాయకులు భాస్కా, దానప్ప, సిద్ధలింగయ్య గార్లు మహాత్మునితో మాట్లాడారు. దివాను మాధవరావుగారి అధికారం ప్రారంభమైన తరువాత స్టేటు కాంగ్రెసు అధ్యక్షుడు సిద్ధలింగయ్యగారికి ప్రవాసశిక్షవేశారు. సత్యాగ్రహంచెయ్యడంగురించి వీరు మహాత్ముని సలహానడిగారు. మహాత్ముడీవాళ్ళ వీరికిసలహా చెబుతాడు. వీరీవాళ్ళ దెబ్బలూరుకు బయలుదేరుతారు. మైసూరులో సత్యాగ్రహము సాగదని స్థాయిసంఘసభా ప్రతినిధులలో వక్తలైన సీతారామశాస్త్రిగారు మహాత్మునితో చెప్పారు. (ప్ర. వి.)

వజ్లిస్ ఇ-అహారాదు అధ్యక్షుని విడుదల

వెంటనే వాగ్బంధన ఉత్తరవు

లాహోరు, నవంబరు 5E:—

అఖిలభారత మజ్లిస్ ఇ అహారారు అధ్యక్షుడు షేక్ హిసాముద్దీన్‌గారు ఆరోగ్యకారణములవల్ల పంజాబు ప్రభుత్వంచే యీవాళ విడుదలచేయబడిరి. వారిని విడుదల చేసినతోడనే బహిరంగసభలలోగాని, ఊరేగింపులలోగాని వారు పాల్గొనరాదని ఉత్తరవు జారీ చేయబడెను." (అ. ప్రె)

ట్రిప్లికేను మల్లను పొన్నప్పమదలి వీధియందు తనయింటిలో కృష్ణస్వామి నాయుడు ఇనువానిశవము వ్రేలాడుచు అగుపడెను.

పూనాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని విడుదల

మరిముగ్గురు సత్యాగ్రహులుకూడా విడుదలైరి

పూనా, నవంబర్ 15:—

పూనాజిల్లా కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ యస్ యస్ మోరీగారు యర్రవాడ జెయిలునుండి యీవాళ శిక్షాకాలం పూర్తి అయిన మీదట విడుదల చేయబడిరి. సత్యాగ్రహం చేసినందుకు శ్రీ మోరీగారికి 1 సం॥ కఠినశిక్ష విధింపబడియుండెను. మరిముగ్గురు సత్యాగ్రహులు, ఒకడు పూనావాస్తవ్యుడు, యిద్దరుస్త్రీలు అహ్మదాబాదు నివాసులుకూడా యీవాళ యర్రవాడజెయిలునుండి శిక్షాకాలం పూర్తి అయినమీదట విడుదలచేయబడిరి. (అ. ప్రె.)

ఫ్రీఫ్రెంచి చార్టరు

డీగాల్ సేనాని ప్రసంగం

లండను, నవంబరు 15:—

డీగాల్ సేనాని బ్రిటనులో ఆల్బర్టుహాలునందు సుమారు 5000 మంది తన దేశీయులకు ఉపన్యసిస్తూ ఫ్రీఫ్రెంచి ఉద్యమం ఆశయమును వివరించిరి.

సర్వయత్నములు జేసి యుద్ధము సాగించడం, ఫ్రెంచివారు తమ యిష్టానుసారం స్వతంత్రంగా మాట్లాడుటకును యుద్ధానంతరం ఫ్రెంచివారికి సర్వసమానత్వం యుండాలనియు తమ ఆశయములుగా చెప్పిరి. బ్రిటిషువారు సర్వశక్తులతో యుద్ధం సాగిస్తున్నందుకు ప్రశంసించి యుద్ధం సాగేవరకు స్వతంత్ర ఫ్రాన్సు బ్రిటిషువారికి తోడుగా నుండునని డీగాల్ సేనాని పలికెను.

ఖాన్సునాయకుడు ఢిల్లీ వెళ్లుట

పెషావరు, నవంబరు 15:—

ఖాన్సరు నాయకుడు మియాన్ అహ్మద్ షాగారు యీవాళ సాయంత్రం ఢిల్లీకి వెళ్లిరి. పేలూరు జెయిలులోనుండి అల్లామాఖాన్ సిద్దికిగారు నిరాహారవ్రతం సాగిస్తున్న విషయమై తాను ఇండియాప్రభుత్వాధికారులతో మాట్లాడుటకు యత్నించునట్లువారు తెలిపిరి. (అ. ప్రె)

తమాషా—ఖులాసా!

❋ భావ సంచారి ❋

మా చిత్రవాడకు మొన్న నీమధ్య నొక సినిమా కంపెనీవచ్చి డేరావేసింది. ఎవోకొన్ని పాతపురాణపు ఫిల్ములు చూపిస్తున్నారు పాతపురాణపు ఫిల్ములంటే పురాణగాథలకు సంబంధించిన ఫిల్ములని మాత్రమే నాఅభిప్రాయంకాదు. ఆ ఫిల్ములు బస్తీలలో అనేక పర్యాయాలు చూపించగా చూపించగా పాత పడిన పించనుఫిల్ములని అర్థం. అటువంటివే మా గ్రామాలకు వస్తూఉంటాయి. ఏ విషయం లోనైనా గ్రామాలగతి అంతేలెండి. గ్రామ ఫోనులు మొట్ట మొదట మనదేశం లోకి వచ్చినప్పుడు, యీ యంత్రాలు గ్రామాలను ఉద్ధరించడానికి వచ్చాయి కాబోలు ననుకున్నాను. ఆఖరుకు అవి బస్తీలలోనే ఎక్కువగా మకాముచేసి, అందులో ముఖ్యంగా కాఫీహోటళ్లలో ఎక్కువగా వెలిశాయి. ఆ కాఫీహోటళ్లలో పెసరట్లప్లేట్లు, ఇడ్లీప్లేట్లతోబాటు గ్రామ ఫోన్లప్లేట్లు కూడా పొత్తుకలిసి, జాయింటు హిందూకుటుంబంలోని తోడికోడళ్లలాగున అన్యోన్యంగా ఉంటూవచ్చాయి. ఆ ఫలా హారంలో ఎంత సారంఉందో, యీ పాట లోనూ అంతేమాధుర్యం ఉంటూవచ్చింది. ఇటీవల బస్తీ కాఫీహోటళ్లలోకి రేడియోలు వచ్చినతరువాత గ్రామఫోనులన్నీ గ్రామాలకు చేరుతున్నాయి.

మా చిత్రవాడలో రెండు కాఫీహోటళ్లు ఒకవీధిలోనే ఎదురెదురుగా ఉన్నాయి. రెండు కాఫీహోటళ్లలోను గ్రామఫోనులు పెట్టారు. ఆ రెండు కాఫీ హోటళ్ల ఆసాములకు వ్యాపారంలో ఎంత పోటీగాఉందో, యీగ్రామఫోనులకు కూడా అంత పోటాపోటీగాఉంది. గ్రామాలలో పార్టీలు విరోధాలు ఎట్లా ఉన్నాయో, అంతకన్నా జోరుగాఉంది యీ గ్రామఫోను సంగ్రామం. ఆ విధినుండా వెళ్లడానికే భయంగా ఉంటోంది, ఆడవాళ్లకు మొగవాళ్లకుకూడా. మొన్న ఉదయం కవకమ్మగారు చెరువుకువెళ్లి నీళ్లుతెచ్చుకోవాలని బయలు దేరి ఆ బజారుమీదుగా వెళ్లింది. ఇకచూచు కోండి ఆగ్రామఫోనులఅల్లరి. "బుంగా బుజాన బెట్టి, చెంగావి చీరెకట్టి" అంటూ పెద్ద కాఫీ హోటలులో గ్రామఫోను పాట సాగించింది. ఆవిడను వెక్కిరించడానికే ఆపాట పాడి స్తున్నారని ఆ విడ దిక్కులు నిక్కిచూస్తూ కళ్లెర్రచేసింది. పాపం! కర్మవశాత్తు ఆ నాడు ఆ విడ కట్టుకున్న చీరకూడా చుట్టు చెంగావి చీరె-ఆపాట విని ఆవిడ ఎంతో చిన్నబోయింది - ఏమైనాసరే, ఆ కాఫీ హోటలువాళ్ల నందరినీ పట్టుకొని తిట్టా లన్నంత కోపంవచ్చింది ఆవిడకు. నడివయ స్సులో ఉన్న ఆడమనిషి వెడ్తూఉంటే, ఆ విధంగా ఏలపదాలు పాడ్తూఉంటే, ఎంత వాడికైనా కోపంవస్తుంది. అటువంటి అవ మానం, ద్రౌపది మొదలైన మహా పతివ్రతల కాలంలోనే జరిగినట్లయితే, ఎటువంటి శపథమైనా చేస్తారు ఆవాళ్లు. చెటనే తల జుట్టుముడి విప్పివేసి, ఆ గ్రామఫోను ప్లేటు పగులగొట్టి పొడిచేసి తలనూనెలో కలిపి తన జుట్టుకురాసి జుట్టుముడివేసి, ఆ గ్రామ ఫోను తాలూకు సొందుబాక్సు (శబ్దభరిణను) ఆభరణంగా తనజుట్టుముడిలో పెట్టితేనేతప్ప నేనుతిరిగి తలదువ్వుకోననిన్నీ, జుట్టుముడి వేసుకోననిన్నీ, పెనిమిటితో చెప్పి ప్రతిజ్ఞ చేసి,ఎన్నాళ్లయినా అట్లా జుట్టువిరియబోసు కొని, గ్రామఫోనులను విరుచుకుతినే శాకినీ ఢాకినీ మత్తేభగామినీ అన్నట్లుగా తిరిగేది. కాని, అంతపని జరుగలేదు. అదృష్టవశాత్తు ఎదురుగానున్న పోటీకాఫీహోటలువాడు "మొగవారి నిలా నమ్మరాదే చెలీ" అనే కీర్తన ప్లేటుపెట్టి ఎదుటికాఫీహోటలులో ఆవిడవంక చూస్తూవున్న మొగవాళ్లనందరినీ తిట్టడం సాగించాడు. దానితో ఆవిడకు కొంత కోపాటోపశమనం కలిగింది. ఈవిధం గా ఈకాఫీహోటళ్లలో జరిగే యీగ్రామ ఫోనుల ఆమంగళం ఇంతా అంతా కాదు ఏవేళలో ఎట్లా మాట్లాడాలో పిన్న పెద్దల తారతమ్యం, సమయాసమయసందర్భాలు, పరువు మర్యాదలు గ్రహించి మాట్లాడాలి గదా! మాటల్లోనే ఇంత జాగ్రత్తగా ఉండ వలెనంటే, మాటలకన్నా ఘాటుగావుండే పాటలుపాడేటప్పుడుగాని, పాడించేటప్పుడు గాని, ఇంకా ఎంతజాగ్రత్తగా వుండాలో ఊహించండి.

ఏవేళ ఏదిపాడాలో, ఏది పాడకూడదో గ్రహించాలా అక్కరలేదా? సుబ్బయ్యగా రికి కెట్టంత కొడుకు, ముప్పయిఏళ్ళవాడు, ఊళ్లో అందరికీ తలలోనాలికవంటి వాడు, చనిపోయి, ఆయన మొర్రో! కయ్యో! అని యేడుస్తుంటే, రేడియో పాడించడానికి ఎదు రింటి రంగయ్యకు అదేనా సమయం?"మంచి ప్రోగ్రాం! మించిపోతుంది, వినకపోతే ఎట్లా యిస్తుంది?" అని రంగయ్యకొడుకు రేడియో మరకుళాయి తిప్పినట్లు తిప్పాడు. ఆ పాట లన్నీ ప్రక్కనున్నవాళ్లకు ఎంత కర్ణకఠోరం గా ఉన్నాయో కించిత్తయినా గ్రహిస్తాడా? అదో యంత్రం, వాడో యంత్రం. దానికి దాక్షిణ్యంలేదు. దానితోనే తనకు మోక్షం, స్వర్గం అనే వాడికి దాక్షిణ్యం లేదు. చుట్టకాల్చేవాడు తన చుట్టభాగ తన చుట్టునున్న వాళ్లందరికీ మీద వదిలితే అది ధర్మమేనా? తనకు ఇంపు అయితే ఇంకొ కడి కది కంపు అనే జ్ఞానం ఉండనక్కర లేదా? చుట్టభాగ ఇష్టంలేని వాళ్లకు తిన్న అన్నం వాంతి అవుతుంది. తనపాగ అందరిమీద వదిలినట్లుగానే, రంగయ్యకొడుకు ఆ పాడు రేడియోసంగీతాన్ని యిరుగుపొరుగువాళ్ల మీదికి వదిలాడు. అయినా, బస్తీలలో ఒక డితో ఇంకొకడికి సంబంధం ఏమిటి? ప్రక్క యింట్లో ఎవరున్నారో ఎవడికీ తెలియదు. ఎవడేది పాడించుకుంటే ఎవడికేం పని? ఈ గ్రామఫోనులు అటువంటి బస్తీలలో ఉండ వలసినవేగాని, మా గ్రామాలలో ఉంటే కా వలసినన్ని పోట్లాటలు వస్తాయి.

దేవుడు చాలా మేలుచేస్తే, ఇంతకూ, నేను చెప్పవచ్చిన విషయం కాదు కాదు ఊళ్లోకి డేరా బయస్కోపువచ్చింది. మొన్న రాత్రి నేనూ, మా ప్రకాశరావు వెళ్లాలను కొన్నాం. కాని ఆవాడే ఆమెచూరు నాటక సమాజంవారు చింతామణి నాటకం ఆడతా రని నోటీసులు పంచిపెట్టారు. నాకొక పెద్ద ధర్మసందేహం కలిగింది. టాకీకి వెళ్లడం మంచిదా? నాటకానికి వెళ్లడం మంచిదా? నాకు ఏమీ తోచక ప్రకాశరావును అడిగాను. ప్రకాశరావు తనకెంత తోస్తే అంత, నిర్భయంగా నీళ్లునమలకుండా చెప్పి వేస్తాడు. ప్రకాశరావు చెప్పినవి మూడే మాటలు.

"నాటకం ముందు పుట్టిందా, సినిమా ముందు పుట్టిందా? నాటకం తల్లి. దానినీడను బతకవలసినది టాకీ. కాబట్టి నాటకాని కున్న గౌరవం తల్కిందుగా తపస్సుచేసినా యీ టాకీలకు రాదు సరిగదా, నాటకాలతో పోటీకి వచ్చిన టాకీలే ఆఖరుకు బూటకాలు అవుతాయి. నాట్యకళ నాశనమైన మరు నాడు, సినెమాకళ అనేది చిన్నమెత్తుకూడా ఉండదు.

ఇంకోవిషయంకూడా బాగా ఆలోచిం చు. దీపాలుపెట్టిఆడేఆట నాటకం. దీపాలు ఆర్పితే ఆడేది బయస్కోపు. సినెమా కళ కూడా ఒకకళే అయినా, అది కాంతిలేనికళ. ప్రాణాలులేని ఆ పాడు బొమ్మలు చూస్తే కళ్లుకూడా పోతాయి. మొన్న చెన్నపట్నం లో సుదర్శనరావుకు కంటిఆస్పత్రిలో చికిత్స చేయించినప్పుడు డాక్టరు మరీ మరీ మంద లించి చెప్పాడు. సినిమాలకు మాత్రం వెళ్లద్దు అన్నాడు. ఆ చీకట్లో తెరమీద చెదురుతూ ఉండే బొమ్మలు చూడవద్దు అన్నాడు. ఖులాసాగా చూడాలంటే, నాటకాలకైనా వెళ్లవచ్చునుగాని, సినిమా సందర్శనంవల్ల నీ దృష్టి చెడి పోతుందని సుదర్శనరావును చీవాట్లు పెట్టాడు. వాడికేకాదు; మనలో చాలామం దికి కళాదృష్టి పూర్తిగా చెడిపోతోంది ఈ సినెమాల మూలంగా. చూచేవాళ్లు ఆనందిస్తు న్నారో అసహ్యించుకుంటున్నారో తెర మీద ఆడేబొమ్మకు ఏం తెలుస్తుంది? తెర మీద చీర విప్పినట్లుగాను, రవిక విప్పినట్లు గాను చూపించడానికి ఒప్పుకొనేతార, నాట కరంగంమీద అటువంటివి చూపించడానికి ఒప్పుకుంటుందా? నిజమైన, సత్యమైన, సభ్య మైన అభినయప్రదర్శనం అంటే ఏమిటో నాటకరంగంమీద ఆటలాడినప్పుడు తెలు స్తుంది. చాటుమాటుగా ఫోటోలు తీసి, దొంగఫోటోలు మాయ ఫోటోలు, ట్రిక్కు ఫోటోలు తీసి, యీగారడీ విద్యలు ప్రదర్శించడం యావత్తూ భావాలు అభినయించి చూపించడమేనా? నారదులవారు మేఘాలలోంచి దిగినట్లు చూపిస్తే కొత్తలో కొన్నాళ్లు వింతగా చూస్తారు. కాని, ఆట్రిక్కులతో నారదుల వారు యీలోకంలో ఎన్నాళ్లు గౌరవం పొందగలరు? నాట్యకళపనినీమాకళపఆయన యీలోకంలో యిట్లా పోటాపోటీలుపెట్టి ఎన్నాళ్లు తన ప్రభావం చూపిస్తాడు? కళా కాంతిలేని సినీమాఫిల్ముకు ఆయుః ప్రమాణం ఎంత ఉంటుంది? అదృష్టంబాగుంటే, ఒక సంవత్సరం చూస్తారు ఆ ఫిల్ము కొన్ని ఫిల్ముల 12 మాసికాలు కూడా లేకుండా ఒక్కసారే గయాఅవుతున్నాయి. గయా శ్రాద్ధంతోనే అన్నీ తీరిపోయిన ట్లవుతోంది.

చవుకగా అందరూ చూడదగింది ఫిల్ము. అనేక ఊళ్లలో ఒక్కసారే చిడుదలయ్యేది ఫిల్ము. ఆ విషయంలో నాట కప్రదర్శనంకంటె నాణ్యమైనది ఫిల్ము. కాని, యిదంతా వ్యాపారపరంగా చెప్పే మాట. అది వ్యాపారలాభాలు తీసేవాళ్లకు అనుకూలించే విషయం. నాటకాలను కూడా కంట్రాక్టుదారులు వ్యాపారలాభాలకోసం కొంతకాలం ఆడించారు. వ్యాపార ప్రపంచంలో కినాటకాలు దిగిన మరునాడే నానా అమంగళాలు జరిగి నాట్యరంగం నాశనమైంది. పుట్టుకతోనే గడపానని, తనకు తెనుగులసంగతి అంతా పూర్తిగా తెలుసునని చెప్పింది. కారు ఒక పెద్ద మేడదగ్గిర ఆగింది. మేమింకా అందులో ప్రసాదు పుటున్నాడనుకొన్నాం. కాని ఆమె ఆ గృహం తనదేనని చెప్పి, ఆరోజు మేము ఆమెకు అతిథులుగా వుండాలని కోరింది. మాకు యేంచెయ్యాలో తోచింది కాదు. అక్కడవున్న నౌకర్లంతా మాకు తగని గౌరవం మన్నుల్ని ఆ యింటి అధిపతు లల్లే చూస్తున్నారు. ప్రతిగదిలోనూ కుమ్మస్తు వేసిన కుర్చీలూ ఫేనులూ మూపెట్టేబేడా ఒక చక్కని గదిలో వుంచబడ్డాయి. లవండర్లా గాను వాసనవేసే వేడినీళ్ళతో స్నానం. అదుసుపెట్టితే పాడయిపోతాయేమో నన్న ట్లుగా వున్న రత్నకంబళ్ల మీంచి నడవటం; నిజంగా అది స్వర్గంలాగా వున్నది.

స్నానాదికృత్యాలు తీరివతర్వాత ఒక గదిలోకి తీసుకు వెళ్ళబడ్డాం. ఒక పెద్ద టేబిలు చుట్టూ మూడుకుర్చీలు వున్నాయి. ఒకదాంట్లో ఆమె కూర్చునివుంది. మమ్మల్ని చూసి ప్రత్యుత్థానంతో లోపలికితీసికెళ్ళింది. కుర్చీల్లో కూచోపెట్టి "మన తెనుగువాళ్ళకి యీ రొట్టె అవ్వీ రుచించవు కాని మరేం చేస్తాను? మా యింట్లో వండిన అన్నం నీళ్ళు తినలేమోనని యీ రొట్టే పాలూ పూరీలు అవ్వీ తెప్పించానని ఆమె అన్నది. మాకు ఏదైనా హోటలు చూపించమనీ ప్రసాదు యడ్రసుకి ఫోనుచేసి పెట్టమనీ యిప్పటి యీ మేలుకి కృతజ్ఞులమనీ యిక మాకు సెల విప్పించు వలసిన దనీ నారాయణ అన్నాడు. కాని ఆమె మేము అక్కడ వుండితీరాలని అంది. మర్నాడుదయం ప్రసాదుకి ఫోను చేస్తానని అతడొచ్చేదాకా మే మక్కడే వుండాలనీ ఆమె పట్టు.

ఆమె యిచ్చిన ఆహారాన్ని-విధిలేక-స్వీక రించడానికి - వుపక్రమించాము - తెలుగు వాళ్ళకి మామిడిపళ్ళంటే మహాయిష్టమని-తనకు తెలుసుననీ - అందుకనే - ఆశీతా కాలంలో - బొంబాయి అంతా - గాలించి-నౌకరుచేత మామిడిపళ్ళు తెప్పించాననీ-మాకు మామిడిపళ్ళు అందించింది.

తను - రాజమండ్రిలోవున్నప్పుడు-ప్రతి వుదయమూ - సాయంత్రమూ - గోదావరి గట్టుకి - షికారుకి - పోయేదాన్ననీ - ముఖ్యంగా - సాయంత్రంపూట — అస్త మిస్తూన్న సూర్యకిరణాలు— గోదావర్ని - చిత్రచిత్ర - - వర్ణములకరించేట్టు - ముద్దె ట్టుకో రంగురంగు మేఘాలు - నల్లని అమ్మా - ఎర్రనిబట్టలాగా -గోదావర్లో- చిన్నచిన్న - చేపలు - గబుక్కున పైకెగ రుతూ - ఆ అమ్మాయిలకళ్ళలే — జలకన్య కలు-గోదావరి నీటిమీదికివచ్చి - మేఘుకన్నె ల్ని చూస్తున్నట్టుగా - భూమి మీదనుంచి - ఆసంతృప్తిమాపుల్ని చూసేమానవుల్ని - చూస్తూ - నవ్వినవవ్వుల్లాగా...మసకచీక ట్లలో - వన్నదేవతా స్వతంత్రకన్యల్లాగా - తెల్లనిమేఘాలు - యథేచ్ఛావిహారం సలప డం—అవ్వీ - చూస్తూవుండేదాన్ననీ - ఆ సుఖవంతమైనరోజులు మరపురావనీ - తరు వాత - తరువాత-తల్లితండ్రులు పోవడంచేత- బాల్యచాపల్యంతో తానీవరకంలోపడిపోయి దూరదేశానికి వచ్చేననీ- ఇప్పుడు ఆ నరకా నికి అధిపతురాలుగా వుంటున్నాననీ - ఎప్ప టికైనా - తనచివరిరోజులు - మళ్ళీగోదా వరిగట్టుమీద గడపాలనివుందనీ — అంటూ ఆమె కన్నీటిబొట్లు రాల్చింది.....

ప్రక్కన కిటికీకికట్టిన తెల్లనిగుడ్డ -గాలి వేగానికి - టపటపమన్నది...అప్పుడే వుద యిస్తూన్న సంద్రుని లేతకిరణాలు యింకా వదలిపోని చీకటిని కాగిలించుకుంటు న్నాయి.....

అట్టా...ఆ నిశ్శబ్దంలో - మేము నాలా నేపు గడిపాం.

"గడచిన దానికి దుఃఖపడకండి-భవిష్యత్తు మంచిదనుకోండి?" అన్నాడు, గాద్గదికంగా నారాయణ - తన జేబురుమాలతో "దుః ఖాన్ని మళ్లించుమని ఆమె యెప్పటి తాపీ స్థితికి వచ్చేసి చిన్న చిరునవ్వునవ్వింది. విందు పూర్తిఅయింది. మాకోసం తయారుచేయబడ్డ పక్కలువున్న గదులుచూపిస్తూ- "ఈ యిం ట్లో మీరు యేమీ భిడియపడకండి. మీ సొంతయిల్లల్లే వాడుకోండి. తెనుగు సోదరు ల్లారా!" అంటూ ఆమె సెలవుతీసుకుంది.

ఆరాత్రి అక్కడే సుఖంగా నిద్ర పోయాము.

మర్నాడు ప్రొద్దున్నే లేచి మాకోసం కని పెట్టుకునివున్న నౌకర్ల మర్యాదలతో నిత్య కృత్యాలు తీర్చుకుని ఆమెకోసలసి టిఫిన్ తీసుకుంటున్నాము. ప్రసాదుని నౌకరు మా గదిలోకి తీసుకొచ్చాడు.

ఆమెకాళ్లోనే ప్రసాదూ మేమూ ప్రసా దుయింటికి బయల్దేరాము. ఆమెదగ్గిర సెలవు తీసుకుని ఆమె మేమెంతచెప్పినా వినకుండా తన కారుపంపడంవల్ల -

త్రోవలో ప్రసాదు- "ఛీఛీ! రాత్రి యీ అప్సరసలసౌఖ్యం అనుభవించారన్న మాట?" అన్నాడు-

ఆమాట వినీ వినడంతో కళ్లు పెద్దవిచేసి "అదికాదురా! బ్రదర్! నువ్వు తప్పభి ప్రాయం పడ్డావు" అన్నాడు నారాయణ. నేను తటపటాయిస్తూ "నిజం" అని అందు కున్నాను.



మేము

—(౫)—

చిలుకునూరి సుబ్బారావు, ముకుందరామమూర్తి

(ఆంధ్రవాఙ్మయ సేవాసమితి)

ఎఱుఁగరా! మమ్ము! చండభా-స్కరకరాళి
చొరనిచోట్లను వాయుసం-చరణ శూన్య
మైన యిక్కలఁగూడన - నూనగరిమ
మానసికదృష్టిఁ జూచు వి-జ్ఞానఖనుల!!!
నామరూపాలఁ గల్గి య-నంతవిశ్వ
మందు మీ కీర్తి మధురమై - యలముకొనఁగ
శాశ్వతం బయి యెప్డు న-శ్వరముఁగాక
యుండ మూవాగ్విభూతియె - సుండు రక్ష!!!
శూన్యగగనమ్మునందైన - మాన్యకల్ప
కమ్ము నెలయించి పుష్పఫ-లమ్ము లోలి
వరలఁజేసి జగత్తు సం - ప్రాప్తతుష్టి
ముంచితేల్చెడు ముఖ్య ప్ర-భూత్తములము!!
ఎండమావుల జీవన - ముండఁజేతు
మలుక నాపగనైన వే - నార్చివైతు
నుస్తినాస్తియు రెండు మా - యాజ్ఞనడపు
సర్వశక్తి సమగ్రవి - చక్షణులము!!
శారదాదేవి తల్లి యు-దారచరిత
మాకుఁగోడలిపైనైన - మచ్చరమున
నంటనీయదు సిరిలేశ - మైన నాయ
నమ్మలచ్చమ్మ మము నాయ-నమలఁజేసి!!
సుకృతి రససిద్ధి మహిమల - శోభఁగాంచి
దివ్యపదములఁగూడి వ-ర్తించువార
మగుట మా కీర్తికాయ మే - యదనవైన
జరకు మృతికిని జంక ది-చ్ఛాప్రవృత్తి!!
లలితసంగీతసాహిత్య - కళలనారి
తేరి, ఈసుకులోఁ గని - ధీరవరులె
వారో? వారలె! మావారు - వసుధలోన
మేమె వారును భేద మే-మియునులేదు!!

(కథానిక)

అభిమానం

'శివరామ'

నేనూ, నారాయణా, అదే, మొదటిసారి బొంబాయివెళ్ళడం. ప్రసాదరావుని స్టేషన్కి రమ్మని ముందే వుత్తరం రాశాం. స్టేషన్లో దిగగానే వాడిముఖంకోసం ఆత్రుతతో చూశాం. యీ ప్రాంతాల్లో చాలా రోజు ల్నుంచీ వుంటున్నాడుగనుక కొన్ని కొత్త లక్షణా లుంటాయనుకుని కొంత మారిపోయి వుంటాడనుకొని, ప్రతిమొహంలోనూ అతని లక్షణా లున్నాయేమోనని తీవ్రంగా చూస్తు న్నాం. రైలుదిగిన గంటా గంటన్నర దాకా యీ దూరప్రయాణపు బడలికతో ప్లాటు ఫారమంతా గాలిస్తున్నాము. తెనుగుతప్ప యింకో భాషరాని మాఅవస్థ మేమే నిందించు గుంటూ మా యిద్దర్లో మేమే మెల్లి మెల్లిగా తెనుగు మాట్లాడుతూ ఏమిచేయడానికీ తోచ క ప్లాటుఫారంమీద పచారు చేస్తున్నాము.

ఆ సెకండుక్లాసు వైటింగు రూముదగ్గిర నుంచోనివున్న ఆంగ్లోయిండియను దొరసాని అట్లానే నిలుచుంది. స్టేషన్లో యింకా సమ్మ ర్దంగానే వున్నది. ఆమెకూడా యెవరికో సమో యెదురుచూస్తున్నట్టుంది. ప్లాటు ఫారంమీద ఆమెనుచూస్తూ కొంచెం నిలబడి "ఎవరికోసమో ఎదురుచూస్తోంది!" అన్నా డు. నారాయణ ఆమెకు మనభాష తెలి యొచ్చిందా అన్నధీమాతో.

"మీరు ఆంధ్రులా"? అని ఆమె తెలు గులో నిలవేసింది- నారాయణ తెల్లమొహం వేసి అవునంటూ మా ప్రస్తుత అవస్థఅంతా వెళ్ళబోశాడు. ప్రసాదుయడ్రసుకి మమ్మల్ని తీసుకువెళ్ళమనీ కోరాడు. ఆమె వీడిదీనత్వం అంతాచూసి ఒక్క చిరునవ్వునవ్వి తనవెంట రమ్మని సంజ్ఞచేసింది.

మద్దూరమూవెళ్లి దగ్గిర్లోవున్న ఆమెకార్లో కూర్చున్నాం. త్రోవలో ఆమె తానుకూడా తెనుగుదేశంలో పుట్టి అక్కడే బాల్యమంతా గడపానని, తనకు తెనుగులసంగతి అంతా పూర్తిగా తెలుసుననీ చెప్పింది. కారు ఒక

(4-వ పేజీచూడుడు)

యక్షగానాలు - తెలుగు తియ్యదనము

శ్రీమతి జి. ద్వారకాబాయిగారు

"దేశభాషలందు తెనుగు లెస్స" యని కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యద ప్రారంభ ములో చెప్పియున్నారు. తెనుగు ప్రాచీన ద్రావిడభాష. సంస్కృతము దీనికి మాతృ భాషతుల్యము. తెనుగుపెంపుడు పుత్రియయి నను,సంస్కృతముయొక్క స్త్రీమంతపుత్రి. తెనుగుసంస్కృతముయొక్క గాంభీర్యమును ద్రావిడవంశముయొక్క పారళ్యగుణములను పొందినది. ఇట్లు తల్లిభాషనుండియు సం స్కృతభాషనుండియు ముఖ్యసుగుణములను పొంది పలుపుష్పముల మధువును గ్రహించి అమృతమగు తేనెను తేనెటీగ సృష్టించినట్లు తెనుగు తన మధురస్వరూపమును సాధించి నది. మరియొక విశేషము. తెలుగున స్వర ము నుక్తిరించి వేయు హలంత ములులేవు. ఈ భాగ్యము సంస్కృతమున కును కలుగలేదు. ఇతర ద్రావిడ భాషలకును కలుగలేదు. ఈ విచిత్ర వైఖరివల్లనే సంగీత మునకు తెనుగే సరియైన భాషగా స్ఫురిస్తుంది. ఇతర భాషలలోని పాటలు బాగులేవనిగాని, ఇతరభాషలు సంగీతమునకు సరిపోవనిగాని అభిప్రాయ ము గాదు. తెలుగులోనున్నంత శ్రావ్యత మాత్రము వానికిరాదు.

శ్రీ చిలుకూరి నారాయణరావుగారు తెలుగు శబ్దమునకు నిరూపణలను తమ ఆంధ్ర భాషా చరిత్రములో వ్రాసియున్నారు. తెలుగు శబ్దము త్రిలింగశబ్దభవ మని కొందరు విజ్ఞుల యభిప్రాయమని వ్రాసియున్నారు. త్రిలింగమనునది శ్రీశైలము, కాళహస్తీలతో చుట్టబడిన ప్రదేశమునకు పేరు. ఈ ప్రదేశమునే కొన్ని శాసనములలో త్రిలింగ, తెలింగ, తెలుంగ, తిలుంగ, తిలంగ, తెలగ, తిలింగ, అని పిలువబడినట్లుకూడ వ్రాసియున్నారు.

ఈత్రిలింగ ప్రదేశములో తెలుగు ఇప్పటి భాషవలె వృద్ధిపొందనప్పటికీ పూర్వము ఈప్రదేశపుభాష తెలుగు యొక్క బీజ భాషగా ఉండినది.

ఇంక సంగీత విషయమును తీసికొందము.

సంగీతము అనునది ఒకరు చెప్పియిచ్చుట వేరొకరు నేర్చికొనుట మీదనే ఆధారపడు నది కాదు. ఈసంగీతము మనుష్యులభావా లలోను, దానికంటె ముందు ప్రకృతితోను పుట్టినది. చెంచులు, అడవిజాతులవారు మన భూమిలో నివసించునప్పుడు అడవులలో పెరుగు వెదురులలోని రంధ్రములద్వారావడి గా వీచుగాలివల్ల కొన్ని శబ్దములు బయల్దేరి వినువారికి కొంత ఆశ్చర్యమును కలుగజేసినవి. అడవిజాతులవారు వారే అట్లు రంధ్రములజేసి తమలో ఉన్నగాలిని ఆ రంధ్రములగుండా ఊపి కొన్ని స్వరములు రాగా వానిచేక్రమ క్రమముగా ఒక రంధ్రమును మూసి ఇంకొక దానిని తెరచి కొన్నివిధములుగా వాయించి వివిధ శబ్దములను పుట్టించుటకు ప్రయత్నిం చిరి. ఆ అపూర్వగానము వారి నానందింప జేసెను. దినమంతయు కాయకష్టపడి రాత్రి ఇల్లుచేరి ఆ సౌందర్య ప్రకృతితో తమయింటి ముంగిట కూర్చొని మురళిని తమయిష్టప్రకా రము, తమభావాలకు తగినట్లు వాయింప దొడంగిరి. తమ మనస్సులలో పాడు కుంటూ కొన్నిసమయములలో బైటికిఊరికే గొణుగుతూ ఉండేవారు. కొన్నిదినములైన వెనుక ఆ గొణుగుడు గానమునకు తను కిష్ట మైన పదములనుచేర్చి పాడసాగిరి. మొట్ట మొదట తమాషా, హాస్యపాటలుగాను, తరు వాత వాడులాటగాను ప్రబలినట్లు తోచు చున్నది. ఇటువంటి పాటలు ఇప్పటికిన్నీ కొంత పల్లెలలో బిచ్చగాండ్లు పాడునది గమ నింపదగును. చిత్తూరు జిల్లాలోని ఒకపల్లెలో నొక బిచ్చగాడు పాడినపాటలు.

1. నల్లగుట్టలో నక్కాలాడుని పెండ్లాడుం దక్కమ్మా పెండ్లాడుతుంది.
2. చీరలు గీరలు ల్యాకుంటే, తీండ్రతీగల్ చుట్టుకొని, చిన్నగరాండి పెండ్లికి మీరంతారాండి పెండ్లికి.
3. ఆకులు గీకులు ల్యాకుంటే. తీండ్రపాకుల్ తీసికొని చిన్నగరాండి పెండ్లికి మీరంతారాండి పెండ్లికి.
4. పక్కలు గిక్కలు ల్యాకుంటే. చింత పిచ్చ లేరుకొని చిన్నగరాండి పెండ్లికి మీరంతారాండీ పెండ్లికి.

ఆమాని మానిపందు
కొప్పిలేగే మానిపందు
చాకాలి చిన్నప్పజుట్టూ
జుట్టూకు పెంకాయకట్టూ
అది ఊడిపోతే నన్నడుగు
అది జారిపోతె నన్నడుగు
పక్కతోక బిగబట్టు
అది కయ్యిమంటె నన్నడుగు
పామునోట యేల్ పెట్టు
అది కరిస్తే నన్నడుగు.

iii అత్తత్తా తెలుగట్టా
ఓయత్తా లేల్ గట్టింది
అత్తానడి మేల్ గట్టింది
అత్తా నరానికెక్కింది
చెర్లోపడ్తా బాయిలో పడ్తా
గొంతుకు ఉరిదెస్తా
గుడ్లకోడ్కి కొయ్యా
సారపాప్పు దుద్దు
ఇరుక్కు పెడ్తే పోదు నామంటా
పొరుక్కు పెడ్తే పోదు నామంటా
అంతా నాకే పెట్టత్తా
సలుపు మంటూ కూలిపోతుంది.

ఇటువంటి పాటలు ఎన్నో ఆంధ్రదేశ ములో ఉన్నవి. ఈ పాటలన్నియు నాలుగు స్వరములకు పైగా ఎచ్చటకూడ దాటవు. కనుక ఈ మాటలు చేర్చక ముందు తెలిసియుండిన రాగము వేదములనాటి దానివలె తోచుచున్నది. ఋగ్వేదము ఒకస్వరమునే పాడుచుండిరి. దీనినే ఏకస్వరీగానమనియు అర్చికగాన మనియు పిలిచిరి. తరువాత రెండు స్వరము లలోపాడిరి. దానినే గాతకగానమని పిలిచిరి. తరువాత మూడు స్వరములలో పాడిరి. దానినే సామిక గానమనిరి. తరు వాత స్వరాంతరగానములో నాలుగు స్వర ములతో పాడిరి. సామవేదమును గాంధారము (గ) మొదలు అవరోహణ క్రమములో పాడ సాగిరి. ఐదు స్వరములలోపాడిరి. తరువాత గాంధారముపైని మధ్యమమున్నూ దైవతము తరువాత పంచమమున్నూ చేర్చుటవల్ల సప్త స్వరము లుత్పత్తిఅయెను. ఇది స్వరముల వృద్ధి.

కనుక నేను పాడిన బిచ్చగాండ్లపాటను బట్టి సామికగానము ప్రబలిఉన్నప్పుడే అ రాగములుకూడ పుట్టిఉండవలెను. ఎవరికితోచి న్నట్లుపదములు వాక్యములు అరాగములో ఇమి డ్చి పాడుకుంటూ ఉండిరని తోచుచున్నది. గానకళ నేడు ఇంత ఔన్నత్యములో ఉండ గనే "సునోసునో" యని శాంతాఆప్టే పాడుతూనే ఆంధ్రములోను, కమిళములోను, కన్నడంలోను ఆమెట్టునకు సరియైన పద ములు నిమిడ్చిపాడునప్పుడు ఇంక అనకరణ విషయములో ఆకాలపుమాట చెప్పనే అవ సరంలేదు. జనులకు ఏమెట్టుఆకర్షణీయంగా ఉంటుందో దానినే పలువిధములుగా వారి కిష్టమైన వాక్యముల నిమిడ్చి పాడుకొనుట కేవల మానవస్వభావము.

మన కర్నాటక దేశపు గానకళ ఈవిధాను కరణముచేత వృద్ధిజెందినది. పనులు జేయు నప్పుడును, అనగా దంచుతూ ఉండగను, పొలములలో కలుపులు తీయునప్పుడును, ఇండ్లలో ధాన్యములను విసరునప్పుడును, తాము చేయు పనిని సులభముగా ఆనందము గా కొన్నిపాటలను పాడుచు చేయసాగిరి. ఈ పాటలలోని పదములు కాలకాలమునకు భేదమవుచుండెను. ఆచార వ్యవహారములలో గాని, తమ అభిప్రాయములలో కాని కొంత మార్పుఉన్నయెడల ఆమార్పును తమ పాట లలో ఇమిడ్చి పాడుచుండెడివారు. ఇట్లు వృద్ధియై కొన్ని దైవప్రార్థనలుగాను కొన్ని స్త్రీల పాటలుగాను బయలుదేరెను. ఆంధ్ర వాఙ్మయము వృద్ధిజెందినవెనుక ద్విపదలను మ జరీలను కొన్నిటిని స్త్రీలు తమ పాటలు గా పాడ నారంభించిరి.

ఉదాహరణమునకు,

ఒకటి పరిశుద్ధిలేక
నాజన్మమకట వ్యర్థంబాయెను
ఆకలంకమును మార్గము
జాపగదె సకలేశ నారాయణ
వేసులేచినది మొదలు
సంసార సాగరంబున నీదుచూ,
నీగుణము లొకవేళను తలుపగదె
మేలుచు నారాయణ
చింతా పరంపరలచే చిత్తబు
చీకాకు పడుచున్నదీ
సంతోషమున జేర్పవే
ముక్తి ప్రపంచమును నారాయణ

ఇది నారాయణశతకము దీనినే స్త్రీలు తమ దైవప్రార్థనగా పాడుకో దొడంగిరి.

(సశేషము)

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

నవంబరు 17-వ తేదీ మొదలు నవంబరు 23వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. మహర్దశాదిదశల ననుసరించి ఫలితములు మారవచును గాన ప్రమాణములుగ నెంచరాదు.]

ధరలు

ప్రత్తి, పట్టు, ఉన్ని

పట్టు నిలచియుండును. ఉన్నిధరలు 5% వరకు హెచ్చువీలున్నది. ప్రత్తి క్రమేణా 22 వరకు హెచ్చును. తరువాత వారములో హెచ్చు తగ్గులు ఎక్కువగా యుండవచ్చును. కొనుటకు 17, 19, 21 తేదీలును, అమ్ముటకు 18, 20, 22 తేదీలును 23 నిలచియు యుండును.

బంగారు

20 తేదీ వరకు క్రమేణా ధర హెచ్చి 21 నుండి కొంచెము క్రమేణా తగ్గును.

వెండి

నిలచి యుండును.

ఇనుము

క్రమేణా వార ఎక్కువ యుండకుండా హెచ్చవచ్చును.

వాటాలు-ఋణపత్రములు

వాటాలు కొలమణి హెచ్చును. ఋణపత్రములు నిలచియుండును.

ధాన్యములు-ఆహారవస్తువులు

గోధుమలు, పప్పు, నిలచియుండును. నూనెవస్తువులు నువ్వులు నిలచియుండును. పేరుకనగలు క్రమేణ హెచ్చుచూ యుండును. అవిశెలు నిలచియుండును. మసాలా వస్తువులు కొంచెము హెచ్చును. బెల్లము చక్కెర కొంచెము హెచ్చును. లేదా నిలచి యుండును. నెయ్యి కొంచెము ధరతగ్గును. (పైధరలు కేవల గ్రహబలముల ననుసరించి ప్రాయబడినవి.)

వర్షము

ఈ వారములో, చెంగల్పట్టు, చిత్తూరు, నెల్లూరుజిల్లాలలో వర్షము అచ్చటచ్చట కురియును.

సుముహూర్తములు

19 తేదీ, ఉదయం 10 గం॥లకు 22 తేదీ. ఉదయం. 8-30 గం॥లకు.

ప్రయాణ వసతిగృహ ప్రవేశాదులకు అనుకూలం.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో అంగారకుడు ఋజువర్తనుడవటంవల్ల మీపరిస్థితుల్లో కొంతమార్పు కలుగవచ్చు. ఉత్తర ప్రత్యుత్తరములవల్లను, ఉద్యోగ వ్యాపారములయందును ప్రోత్సాహాభివృద్ధి కలుగుతుంది. పనివారులో మీ పేర్లపైకెక్కి అవకాశం కలుగవచ్చు. ప్రాపంచిక పరిస్థితులు జాగ్రత్తగా గమనించియుంటారు. కాని ఇతరులమాటలకు చెవియొగ్గవద్దు. ప్రయాణంజరిగితే జాగ్రత్త అవసరం. 20. 22. 23 తేదీలులో నూతన యత్నం వెనుక లాభకరం.

వృషభం

(కృత్తిక 2, 3, 4 పాదాలు. రోహిణి, మృగశిర 1, 2 పాదాలు).

మీకు ఈ వారంలో రెండు ముఖ్యగ్రహాలు వక్రించి యుండడంవల్ల కుటుంబ సమాజిక వ్యాపారాల్లో అధైర్యానికి అపవాదానికి అవకాశం కలుగొచ్చు. ఆరోగ్యంకూడా అంతృప్తికరంగా యుండదు 22, 23 లలో ప్రయాణం కలుగవచ్చు. అనవసరంగా ఆయాసానికి లోనుకావచ్చు, డబ్బుకర్చు కూడా హెచ్చుతుంది. అధైర్యానికి చోటు నివ్వకండి. లోటు కలుగదు. 17,20 తేదీలు నూతనయత్నానికి అనుకూలం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో మీరు మీ భాషాభివృద్ధి జరుగవలెనంటే సందేహానికి, అవకాశం కలిగించకద్దు. ధైర్యంకూడా విడువడం మంచిదికాదు. దూరపుమిత్రులనుండి సమాచారాలు రావచ్చు. ఉద్యోగ, వ్యాపారాల్లో పొరపాట్లు కలుగడానికి కలిగిన పద్దులోడానికి వీలుకలుగుతుంది. రావలసిన ధనసహాయం సమయానికి రాదు. కోర్టువ్యవహారాలు, భూమి పరిష్కారాలు అనుకూలంగానే అగపడతై 11,20,21,23 తేదీలు పాతపరిష్కారాలకు మేలు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం. పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో ముఖ్యంగా 19,20 తేదీల్లో త్వరపడి ఏపనీ చేయవద్దు. కాని కార్యాల్లో ప్రవేశం ఉంటుందికాని వాగ్వాదానికి అవకాశం ఇవ్వకుంటే వెనుక ప్రశంసింపబడుతారు. 22,23 లలో పాతపరిచయాలు విలాసోన్ముఖులుగా చేయవచ్చు. మీరుకూడా మైమరచి తప్పుదారికిపోవ వీలున్నది. చిన్న ప్రయాణం కలుగవీలున్నది. మొత్తంమీద తృప్తితో గడుపకలుగుతారు. ఆర్థికఒత్తిడి తన్దుతుంది. 17,20 తేదీలు ముఖ్యకార్యముగింపులకు ప్రయాణానికి మేలు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో మీకుటుంబ పరిస్థితులు చక్కగా యుండలేదని గ్రహించ కలుగుతారు. ఆస్తివ్యవహారాల్లో తొందర ప్రియ బంధువులతో అపవాదానికి వీలు కలుగవచ్చు. పెద్దప్రయత్నాల్లోజాగ్రత్త అవసరం. నూతన యత్నం పట్టుదలతో జరుపలేరు. వ్యాపారస్థులకు ముఖ్యంగా జాగ్రత్త అవసరం. 17, 18 లలో డబ్బుకు కసాలా కలుగవచ్చు. ఉద్యోగంలో నిర్లక్ష్యంకూడదు 18, 20, 23 ముఖ్యకార్య ముగింపులకు మేలు.

కన్య

(ఉత్తర 2-3-4 పాదాలు. హస్త చిత్త, 1-2 పాదాలు)

ఈవారంలో మీరు అనుకున్న ప్రకారం మీకార్యక్రమం జరుపుకో కలుగుతారు. మీసహాయం మిత్రులకు కావలసివస్తుంది. మనసుంచితే అధ్యాత్మిక చింతకు భాషాభివృద్ధికి అవకాశం కలుగుతుంది. కాని దాక్షిణ్యం కోసం అని ఆలోచించకుండా ఖర్చు హెచ్చించవద్దు భార్యాబిడ్డల ఆరోగ్యంవృద్ధి అవుతుంది. వెనుకటి యత్నాల్లో లాభం చేతికి అందవచ్చు. 17, 19, 22 మాత్రం నూతన యత్నానికి ముఖ్యకార్య ముగింపుకు మేలు.

తుల

(చిత్త 3-4పాదాలు, స్వాతి, విశాఖ, 1-2 3 పాదాలు)

ఈ వారంలో చాలాకాలంగా కాక నిలచిన యత్నం నెరవేరటానికి, కొత్త అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది. చక్కగా ఆలోచించందే ఏ ప్రయత్నమూ చేయరు. పారమార్థికచింతకు వీలున్నది. ప్రయాణము జరుగుతుంది. కుటుంబవిషయంలో తృప్తి, శ్రద్ధయుండదు. ఆరోగ్యవృద్ధి కలుగుతుంది. చూపులు చాలా అర్థవంతంగా యుంటై. 18,21,23 తేదీలు నూతన యత్నానికి ముఖ్యకార్య ముగింపుకు అనుకూలం ఉద్యోగక్రమ హెచ్చుతుంది.

వృశ్చికం

(విశాఖ 4 పాదం. అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో మీరు మీ ముఖ్యమిత్రులనుకూడా నిర్లక్ష్యంగా చూస్తారు. నిజంగా వారిబాధ గ్రహించలేరు. శాంతంతో నడుచుకుంటే యత్నకార్యసాధన యుంటుంది. ఆరోగ్యం చక్కగా యుంటుంది. ఉద్యోగ వ్యాపారాలు అనుకున్నట్లు నడుస్తయి బంధువులవల్ల లాభం ప్రాప్తకోత్సల్లో, సారస్వతంలో అభిరుచి హెచ్చుతుంది. పెద్ద వ్యవహారాల్లో మీ అంచనా సరితప్పనిది కాని ఆదృష్టంతక్కువ. 19,22 నూతన యత్నం, ప్రయాణం, చేయవచ్చు.

ధనుస్సు

(మూల,పూర్వాషాఢ,ఉత్తరాషాఢ 1పాదం)

ఈ వారము మీకు చేతినిండాపనిదొరుకుతుంది మాటల్లో చేతల్లో సంతోషం అగపరుస్తారు. ఉద్యోగం లోపంయుండదు. పెద్దపెట్టు బడులతోకూడిన వ్యాపారాల్లో జాగ్రత్త అవసరం. డబ్బు అనుభవించడానికే అని మిమ్ము చూచినవారు గ్రహిస్తారు. ప్రియస్నేహితులకు ఆరోగ్యంబాగా యుండదు లేదా అభిప్రాయభేదం కలుగుతుంది. 17. 18. 21 తేదులు పాతపరిష్కారాలకు, ముఖ్యకార్యం ముగింపుకు మంచిది.

మకరం

(ఉత్తరాషాఢ 2-3-4 పాదాలు. శ్రవణం ధనిష్ఠ 1-2 పాదాలు)

ఈవారంలో డబ్బుపరిష్కారంలో పొరబాటుకు తగాదాకూ వీలున్నది. ఆరోగ్యం కూడా అంతబాగుకాదు. కానివారిమాటలకు లక్ష్యం చేయకుండా ధైర్యంతో నడచుకోడంమంచిది. మిత్రులపలుకోను పాటించరు. మీ ఉద్యోగ సాంఘిక భాషాభివృద్ధియత్నాలకు అనుకూలంగానే యుంటుంది ప్రయాణం జరిగితే సౌఖ్యకరం. నూతనయత్నానికి ముఖ్యకార్యముగింపులకు తే19. 21.లుమంచిది

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు శతభిషం పూర్వాభాద్ర 1 2 3 పాదాలు)

మీకు ఇంకా ఆర్థికపరిస్థితుల్లో తగినంత ప్రోత్సాహం, విరామం కలుగడంలా ఋణదాతలకు అనుకూలంగాయున్నా మిమ్ముగురించి పొరపాటుఅభిప్రాయం కలుగుతారు. కష్టం తీరడానికి ఇంకా తగినసమయం మీకు రాలేదు. ఆరోగ్యం బాగాయుంటుంది. మిత్రులవల్ల ప్రోత్సాహం కలుగుతుంది. క్రొత్తవారితో డబ్బువ్యవహారం చేయవద్దు. 17,21 తేదీల్లో నూతనయత్నం ప్రయాణం చేయవచ్చు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు

(88)

కవితా కళానిధి శ్రీబలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారికి షష్టిపూర్తిసన్మానము

రాబోవు డిశెంబరు 28, 29, 30 తేదీలలో జరుగబోవు ఆంధ్రనాటకకళాపరిషత్తు 11 వ సమావేశముసందర్భమున హరిశ్చంద్ర, బుద్ధిమతీ విలాసాద్యనేక నాటకగ్రంథకర్తలును, స్వయముగ వీనుమిగిలిన నటులును, కవితాకళానిధి బిరుదాంకితులును, అగు శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారికి షష్టిపూర్తి సన్మానోత్సవమును జరుపుటకు నిశ్చయింపబడినది.

ఈ సన్మానాన్ని తగురీతిగ జరపడానికి సుప్రసిద్ధులైరక్షకులగు శ్రీ సి. పుల్లయ్యగారి అధ్యక్షతను, శ్రీ బందాకనకలింగేశ్వరరావు, లంకతిరుపతి మేళ్వరరావు, భాగవతుల సుబ్బయ్యశాస్త్రి, గిడుగు సీతాపతి, వింజమూరి రంగాచారి, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి గార్లతో ఒక ఉపసంఘము ఏర్పడింది. సన్మానసంఘంవారు ఉత్సాహంగా పని చేస్తున్నారు.

శ్రీ కవితాకళానిధిగారియెడల భక్తి, గౌరవాభిమానములుగల ఆంధ్రమహాశయులకు అందరకు యీ యుత్సవంలో అవకాశం లభింపచేయబడుతుంది. వారు అభిమాన పురస్సరము పంపదలచుకొన్న పద్యాలుగాని, పారితోషికాలుగాని, తదితర విరాళములుగాని కార్యదర్శి ఆంధ్ర నాటకకళాపరిషత్తు 1/10 నల్లన్న మొదలిలేన్ రాయపేట మద్రాసుకు పంపినయెడల సన్మానసందర్భమున శ్రీలక్ష్మీకాంతకవిగారికి అవి అందజేయబడతాయి. ఆంధ్రమహాశయులందరూ యీ ఉత్సవంలో పాల్గొంటారని ఆశిస్తాను.

కొత్తపల్లి లక్ష్మయ్య,
కార్యదర్శి.

తమాషా! ఖులాసా!

(3 వ పేజీ తరువాయి)

వ్యాపారప్రపంచంలో అడుగుపెట్టిన సినిమా ఫిల్ముల్లకు పావలాలుఇచ్చే పామరజన ప్రమోదమే ప్రధానప్రయోజనం. పండిత ప్రశంసలకోసం విరహతాపం వాళ్ళకుఎందుకుంటుంది?

అందమైన జీవకళకు రసజ్ఞులు ఆత్మార్పణం చేసి సర్వస్వం సమర్పిస్తారు. కళకు వెలఏమిటి? కవిత్వానికి కిమ్మతుఏమిటి? అక్షరలక్షలిచ్చినా భిక్షపెట్టినట్లు ఉంటుంది. జీవకళలో ఉన్న ఆనందస్వరూపమే భగవంతుడు. అందుకనే ఆనందోబ్రహ్మయనినిర్వచించారు. కళారాధనకోసం సమర్పించే కట్నాలన్నీ భగవంతునకు సమర్పించేకానుకలే. కళాప్రపంచం వ్యాపారరంగంలోకి దిగినప్పుడు అలయుములన్నీ అంగట్లుగా మారినవని గ్రహించాలి.

ఫిల్ముల్లో నేలమీద రైళ్లు చూపిస్తారు. నీటిలో మొసళ్లు చూపిస్తారు. ఈ రైళ్లు ఈ మొసళ్లు కళ్లకంపు దీరా చూపిస్తే శోకరసం చూపించినట్లా? వీరరసం చూపించినట్లా? భీభత్సరసం చూపించినట్లా? సముద్రంచూడడానికేనా మనంవెళ్లేది? మనుష్యహృదయంలో ఉన్న భావసముద్రతరంగాలు నటులు ఎట్లా ప్రదర్శిస్తారో చూడడానికి వెళ్లుతున్నాము. ఆ భావతరంగాలు ఏవో రెండుమూడు విన్యాసాలలో (పోజులలో) లెక్కపెట్టినట్లు చూపిస్తాడు ఆ ఫిల్ముల్లో. కాని, నాటకంలో నటించే నటుడు అనేకవిధాలుగా చూపిస్తాడు. కనుక, మనం చూడవలసింది నాటకంలోని జీవకళ. ప్రోత్సహించవలసింది, పోషించవలసింది అదే. కనుక మనం పోవలసింది నాటకానికి. పోనాడవలసింది పోటీగావచ్చిన టాకీ."

మా ప్రకాశరావు చెప్పిన మాటలన్నీ వరాల మూటలు, కళా విమర్శకు రాజబాటలు. ప్రతివాదులకు యీబెబోటులు. అందువల్ల అతనిమాట నిక దాటజాలక అటకు లేటుకాకుండా నాటకానికి బాట చూచి బయలు దేరాను.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో మీ వ్యాపారాదుల్లో ప్రోత్సాహం కలుగుతుంది. ఆర్థికవృద్ధి హెచ్చుతుంది ప్రయాణం జరిగితే మేలుకలుగుతుంది. మాటపొరబాటువల్ల మిత్రులు నొచ్చుకొనవచ్చు. ఆహారవిహారాల్లో నియమం అవసరం. తండ్రికి ఆప్తవారికి ఆరోగ్యకరం కాదు. భాషాభివృద్ధి శాస్త్రశోధన తృప్తికరంగా జరుగవు. 17,19 మాత్రం కార్యక్రమం చక్కగా జరుగదు.

నజరానాలు

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి యిట్లు బెజవాడనుంచి వ్రాయుచున్నారు:—

నజరానాను కట్టమని నోటీసులు జారీ అగుచున్నట్లు కృష్ణాజిల్లా రైతుసంఘ ఆఫీసుకు జిల్లా రైతులు ఆందోళనపడుచూ పిటిషన్లు పంపుచున్నారు. 6-7 సంవత్సరములనుండియూ యీజిల్లా రైతులు పిటిషన్ల ద్వారాను, మహాసభల తీర్మానములద్వారాను, రాయబారములద్వారాను యీనజరానా పద్ధతి పోవలయునని యెంత ఆందోళన చేసినప్పటికి ప్రభుత్వమువారు యీ నజరానాను తొలగించక, యీ యుద్ధపరిస్థితులలో తమ కుటుంబపోషణ చేసుకొనుటయే కడుదుర్భరముగావున్న బీదరైతాంగమునుండి యీ నజరానాను ప్రభుత్వమువారు వసూలుచేయవలెనని తలంచుట చాలా అన్యాయముగాను ఘోరముగాను వున్నది.

1934 వ సంవత్సరం డిశెంబరు 13 వ తేదీన 2731 నెంబరు జి. వో. ప్రకారము కృష్ణాజిల్లాలో ఆయకట్టులో చేర్చబడిన సుమారు 124000 యకరములకు యకరము 1 కి రు 25-0-0 చొప్పున సుమారు 31 లక్షలు ప్రభుత్వమునకు నజరానా చెల్లించవలసి యున్నది.

యీ నజరానా వసూళ్లు రైతులు భరింపరానిదియు, యీ రాజధానిలోని యితర జలాధారములక్రింద యెచ్చటను విధింపబడని యీ నజరానా అన్నింటికంటెఅధికఆదాయ మొచ్చు కృష్ణా, గోదావరి రెండు డెల్టాలలో మాత్రమే వసూలుచేయుచూచుట మరింత అన్యాయము.

ఈ రాజధానిలో ప్రభుత్వమునకు సంబంధించి 54 మేజరు జలాధారములును, 86000 మైనరు జలాధారములును వున్నవి. మేజరు జలాధారములలో 26 మాత్రం నిర్ణీతలాభములచే లాభదాయకజలాధారములక్రింద విభజింపబడినవి.

26 లాభదాయక జలాధారములమీదను పెట్టుబడిపెట్టబడిన మొత్తం 15,20,72,181 రూపాయిలు ఇందుకు ప్రభుత్వమునకు 35-36 సంవత్సరం రిపోర్టు ప్రకారము వచ్చిన నికరాదాయము రు 1,13,75,326 లు అనగా సగమున 7.44% నికరాదాయ మన్నమాట.

కృష్ణా, గోదావరిడెల్టాలు లాభదాయక జలాధారములే. కృష్ణాడెల్టామీద మొత్తం పెట్టుబడి రు 2,19,79,404 లు, వచ్చు నికరాదాయము రు 36,28,844 లు అనగా 16.51% నికరాదాయమన్నమాట.

ఇక పరిర్కాంసు ఖర్చులుచూచినా మొత్తం 26 లాభదాయకజలాధారములకు సగటున 3,28% ఖర్చులుఅవుతూవుంటే కృష్ణాజిల్లా మీద ప్రత్యేకము 24.28% మాత్రమే పరిర్కాంసుఖర్చులు తగులుబాటు.

పోనీ, యీభూములను ఆయకట్టులో చేర్చటానికి ప్రత్యేక సిబ్బందిని నియమించి ప్రభుత్వము వ్యయపడిందాఅంటే అట్టిది కూడా చెప్పతగింది లేదు మీరేలు.

కృష్ణాజిల్లారైతులు యీనజరానా విధింపబడినప్పటినుండియు, దుర్భరమును న్యాయవిరుద్ధమును అగు యీనజరానాను రద్దుపరచవలసిందని ఆందోళనచేయుచు వివిధసమయములలో తీర్మానములు, విజ్ఞప్తులు, రాయబారములద్వారా ప్రభుత్వమును అర్థించుచునేయున్నారు. యీసందర్భములో కృష్ణాజిల్లా రైతుసంఘమువారు 1935 వ నవంబరు 6 వ తేదీన రెవిన్యూ మెంబరుగారివద్దకు రాయబారము వెళ్లి మెమోరాండము యిచ్చి మనవిచేయగా అందుమీదట 1936 మార్చి 21 తేదీన 658 నెంబరు వుత్తరువులో ఆ సంవత్సరము రాష్ట్రీఆర్థికపరిస్థితులు సరిచూచునపుడు యీవిషయము ఆలోచింపబడునని తెల్పియున్నారు.

కాని, ఆ దరిమిలా వెలువడిన జి. వో. లో నజరానావసూలుచేయుటకే ప్రభుత్వము నిశ్చయించినదనియు, కాని రెవిన్యూడిపార్టుమెంటువారి 13-7-36 తేదీగల 1419 నెంబరు కల జి. వో. మూడవ పేరాలో వుదాహరించిన ప్రకారము రైతులు దరఖాస్తులు పెట్టుకుంటే న్యాయమైన కేసులలో రద్దుపరచెదమనియూ వుత్తర్వులు యిచ్చియున్నారు. యీవిధముగా పెక్కురు దరఖాస్తులు పెట్టుకున్నారు. కాని వాటివంకచూచినవారు లేరు. యీవిధముగా సదరు జి. వో. నిరర్థకమైనదని రుజువుఅగుచున్నది.

తరువాత కాంగ్రెసు ప్రభుత్వకాలములో కూడా అనేకపార్లు ప్రభుత్వమునకు రాయబారములనడిపి విజ్ఞప్తులు సమర్పించుకోవడమైనది. ప్రభుత్వము అప్పటికప్పటికి వాయిదావేయుచూ యీ సమస్య పరిష్కారమునకు ఆలోచనలు జరుగునట్లు సెలవిచ్చుచూ వచ్చిరి. చివరికి ప్రభుత్వము కృష్ణా గోదావరి డెల్టాలలోనే యకరం 1 కి రూ 25 లు ఆయకట్టు రుసుము వసూలుచేయుట అన్యాయమని నిర్ణయమునకువచ్చి దీనిని రు 5 లుగాచేసి మొత్తం రాజధానికంతకూ వర్తింపజేయ నిశ్చయించుకొన్నట్లును ఆవిధముగా శ్రీ రెవెన్యూ మంత్రిగారు నోటు పెట్టినట్లును, ఆఖరువుత్తరువులు పుట్టకపూర్వమే కాంగ్రెసుమంత్రులు రాజీనామా యిచ్చుటచే ఈ ప్రపోజలు ఆగిపోయినట్లు తెలియుచున్నది.

మా హైదరాబాదు లేఖ

నైజాం రాకుమారునకు గౌరవ బిరుదము

అరబ్బీ భాషలో రేడియో కార్యక్రమము

(స్వకీయవిలేఖరి)

నవంబరు 12:—హైదరాబాదు రేడియో స్టేషన్‌నుండి అరబ్బీ భాషలో కూడ త్వరలో కార్యక్రమ ముండునని యు, అందులకై ఏర్పాట్లన్నియు పూర్తియైనవని యు తెలియుచున్నది.

ఇప్పుడు హైదరబాదు రేడియో స్టేషన్ నుండి ఇంగ్లీషు, ఉరుదూలలోనే కార్యక్రమముండును. మహారాష్ట్ర భాషకొరకు ఔరంగాబాదులో స్టేషన్ కట్టబడినది. సరంగల్లులో స్టేషన్ కట్టినపిమ్మట తెలుగులో కూడ ప్రోగ్రాములు ప్రారంభింపబడునని తెలియుచున్నది.

నిజాంగారి రెండవ కుమారునికి గౌరవబిరుదము

నిన్న సాయంకాలము మోజంజా రాకుమారునకు ఉస్మానియా విశ్వవిద్యాలయ పక్షమున 'డాక్టరు ఆఫ్‌లాజ్' అను గౌరవ బిరుదు మొసంగబడినది. ఉత్సవము ఆర్ట్సు కాలేజి ప్రక్కన వేయబడిన పటకుటీరము నందు జరిగినది. ఉన్నతోద్యోగులతోను, పురప్రముఖులతోను, విశ్వవిద్యాలయవిద్యార్థులతోను సభ నిండిపోయినది. సరిగా నాలుగు గంటలకు విశ్వవిద్యాలయ ఎకడెమిక్ కౌన్సిలు సభ్యులు రాకుమారుడున్నుసువారు ప్రత్యేక దుస్తులతో విచ్చేసిరి. వైస్ చాన్సలరుగారును నవాబు మొహిదియార్జంగు బహదూర్‌గారు రాకుమారుని విశ్వవిద్యాలయ సభ్యుల కెరుకపరుస్తు ఉపన్యాసం చదివిరి. ఉపన్యాసములో - రాకుమారుడు, వారి తండ్రిగారును నిజాం ప్రభువుగారి పర్యవేక్షణ క్రింద ఇంటిదగ్గరనే విద్యాభ్యాసము గావించెననియు, పిమ్మట ప్రజాపాలనాను భవన సంపాదించెననియు, సిటీ ఇంప్రూవుమెంటు బోర్డువారి అధ్యక్షత క్రింద చాల అభివృద్ధి కరములగు పనుల గావించెననియు, చిన్నప్పటినుండి రాకుమారునకు కవిత్వమన్న యిష్టమనియు, ఉరుదూభాషలో 'గజల్' అనువాటిని చాల వ్రాసెననియు, వాటిని నిజాంగారుకూడ మెచ్చుకొన్నారనియు, అందువల్ల వారికి గౌరవబిరుదు మొసంగుటకు సర్వవిధముల తగియున్నారనియు చెప్పిరి. పిమ్మట బిరుదు మొసంగుటకు సర్వవిధముల తగియున్నారనియు చెప్పిరి. పిమ్మట బిరుదు మొసంగబడినది. రాకుమారుడు తన కృతజ్ఞతను తెల్పుచును, విశ్వవిద్యాలయాభివృద్ధి కోరుచును ప్రత్యుత్తర మొసంగెను

ఫోటో అనంతరము అతిథులకు అల్పాహార విందు గావింపబడినది.

శాస్త్రపారిశ్రామిక పరిశోధనసంఘం

పరిశోధనల సల్పుటకును, వాటిని పరిశ్రమల కుపయోగకరములు గావించుటకును, నిజాం ప్రభుత్వమువారు "హైదరాబాదు సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చి బోర్డు"ను ఏర్పాటుగావించిరి. దానియొక్క ప్రారంభోత్సవం యీ నెల 9వ తారీఖున కామర్సు ఇండస్ట్రీసు డిపార్టుమెంటు మంత్రిగారును నవాబు సర్ అకీలుజంగు బహదూరుగారు గావించిరి.

క్రిందటి సంవత్సరము రయితులందరూ ఆందోళనచేసి చల్లపల్లి లో నజరానా మహాసభను జరిపి ప్రభుత్వమునకు విజ్ఞప్తిచేసికొనగా ప్రభుత్వమువారు 42 వ సంవత్సరం మార్చి ఆఖరుకు పాడిగించిలేకాని పూర్తిగా రద్దుచేయకపోవుట విచారకరము. మరియు నజరానాను కట్టమని నోటీసులు జారీచేయుచున్నారు. యిది అన్యాయము.

యీ నూతనముగా సాగుచేయుచున్న భూములపైచెల్లు ఫలసాయముమెరక పల్లము సరిచేయుట యెరువులు వేయుట తన కుటుంబపోషణచేసికొనుటయే దుర్భరంగావున్న యిట్టి సమయములో గోరుచుట్టుపై రోకలిపోటు అన్నట్లుగా ఈ యుద్ధమువల్లకూడా రైతులే క్రుంగిపోవుచున్నారు. రైతులు అమ్మే సరకుల ఖరీదు పెరగవలసినంతగా పెరగలేదు. రయితులు కొనే వస్తువులన్నీ విపరీతముగా పెరిగినవి. భారతదేశమునకు ఆధారమయిన రయితును, ప్రభుత్వమునకు ఆధారమైనరైతును పీడించుట అక్రమము కాబట్టి యీ అన్యాయమైన నజరానాను రద్దుచేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నాను.

రయితులకు దుర్భరమైనట్టియు, న్యాయవిరుద్ధమైనట్టియు ఈ నజరానా పద్ధతి రద్దుపడువరకు కృష్ణాడెల్టా రయితులు నిరంతరాందోళన సాగించి సఫలీకృతులు కావలెనని నా ప్రార్థన.

ఇంట్లో కూచొని నెలకు రు 625 సంపాదించుడు

భాగ్యం మిమ్ములను వెతుకుతూవుంది మీరు అసలైన మినర్వా బంగారపు ఏజన్సీ తీసికొని నెలకు రు 625 లు సంపాదించగలుగుతారు. గీటురాయిమీద ఈ బంగారపుగీత అసలు బంగారపుగీతలాగే వుంటుంది. ఆసలు బంగారంలాగే దీనిని సాగగొట్టవచ్చు, కరిగించవచ్చు. దీనిరంగు ఎప్పటికీ పాడుగాదు. మీరు మీపట్నం ఏజన్సీకోసం వెంటనే జాబు వ్రాయండి. తయారుగా వున్న సామ్రులపట్టీ, ఆరుతులాల ఆసలైన మినర్వా బంగారమూ, ఒక ఫ్యాన్సీ నాజుల జత, ఒక గుండీలజత, రెండు బొంబాయిఫాషను ఉంగరాలూ, సాంపిలురూపంగా మీకు పంపుతాము. నిపుణులూ, అనుభవంగలవారూ అయిన ఏజంట్లకు సకలవిధాలయిన సౌకర్యాలు ఇవ్వబడుతాయి. వేడ్డీ ఏజన్సీనియమాలను తెప్పించుకొనండి. (2-146)

MINERVA GOLD CORPORATION,
(కె 10/ఎల్) పో. బా. 40, అమృతసరం.

తణుకు తాలూకా ద్వితీయ హిందీ మహాజనసభ

హిందీప్రచారోపన్యాసములు

(స్వకీయ విలేఖరి)

నిడదవోలు, నవంబర్ 11:—

తణుకుతాలూకా రెండవహిందీమహాసభ నిన్న మధ్యాహ్నం 2 గంటలకు ఏలేటిపాడు గ్రామంలో శ్రీ డాక్టరు తాడిమేటి విశ్వనాథ పంతులుగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది. ఈ సమావేశానికి తాలూకాలోని వివిధ కేంద్రములనుండి హిందీ ప్రచారకులును, విద్యార్థులు, విద్యార్థినులు మాత్రమే గాక, తాలూకాలో హిందీభాషాభిమానులు పలువురు వచ్చారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ యివటూరి వీరబసవరాజుగారు మహాజనసభకు వచ్చినవారలకు స్వాగత మిచ్చారు.

సభా ప్రారంభకులగు శ్రీ దేవదూత విద్యార్థిగారు భారతదేశంలో హిందీప్రాముఖ్యతనుగూర్చి, రాష్ట్రీభాషాభివృద్ధిలో దక్షిణభారతదేశంలో ఆంధ్రదేశంయొక్క అగ్రస్థానానిగూర్చి, శ్రీ గాంధీమహాత్ముని కార్యప్రణాళికను అనుసరించడంలో బిహారుకున్నూ ఆంధ్రదేశానికి గల సమానత్వాన్ని, ఉదారతను, త్యాగాన్నిగూర్చి, ఉత్తర హిందూదేశంలో బిహారురాష్ట్రీయులు, దక్షిణభారతదేశములో ఆంధ్రదేశమును మహాత్ముని కి ప్రియమైనరాష్ట్రాలనీ, హిందీ భాషా భారతదేశంలోని వివిధరాష్ట్రాల యేకీభావానికే స్వరాజ్యభావప్రేరణానికే మూలసాధనమనీ ప్రసంగించారు. తరువాత శ్రీ అత్తులూరి లక్ష్మణరావుగారు ప్రథమ హిందీమహాసభా వృత్తాంతాని వివరించారు. తణుకు శ్రీ బాలసరస్వతీ స్త్రీసమాజంవారు, ఓగిడి పురజనులు, యేలేటిపాడు జాతీయవిద్యాలయం వారు శ్రీ దేవదూత విద్యార్థిగారికి సన్మానపత్రాలు సమర్పించారు.

ఆంధ్రదేశంలో హిందీప్రచారవిషయంలో అపారమైనసేవ జేసిన ఆంధ్రరాష్ట్రీ హిందీప్రచారసంఘ కార్యదర్శి శ్రీ పీసపాటి వెంకటనుబ్బారావుగారియొక్కయు, మహాకవి రవీంద్రనాథ ఠాకూరుగారియొక్కయు మరణములకు విచారమును తెలుపుతూ తీర్మానించారు. ఆంధ్రదేశంలో హిందీప్రచారానర్హతకనుగూర్చి శ్రీ చెరుకువాడ నరసింహం కొవ్వలిగోపాలరావు, ముదుగంటి జగన్నాథశాస్త్రి, కంభంపాటి సత్యనారాయణ, ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, ఆంజనేయశర్మగార్లు ఉపన్యాసాలిచ్చారు.

యోగ్యతాపత్రప్రదానము

తణుకుతాలూకాలోని వివిధ హిందీకేంద్రాలలో ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్రీ భాషాపరీక్షలలో ఉత్తీర్ణులైన బాలబాలికా విద్యార్థులకు శ్రీ సత్యదూతగారు యోగ్యతాపత్రాలు యిచ్చారు. యేలేటిపాడు గ్రామపంచాయతీబోర్డువారు తమ గ్రామజాతీయ పాఠశాలలో హిందీపరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు హిందీపుస్తకాలను బహుమతులుగా నిచ్చించారు.

ఈమహాసభకు వచ్చినవారికందరికీ ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ యివటూరి వీరబసవరాజుగారు తమ చల్లని నిమ్మతోటలో గొప్ప ఆతిథ్య మిచ్చారు.

ఈ మహాసభలో తణుకుతాలూకా ప్రేమీ మండలి యను నొక స్థాయీసంఘం యేర్పాటు కాబడింది. ఈ సంఘానికి శ్రీ ప్రేలేప నరసింహమూర్తిగారు అధ్యక్షులుగాను శ్రీ మంచ్చం బుచ్చిలింగప్ప, డాక్టరుతాడిమేటి విశ్వనాథంగార్లు ఉపాధ్యక్షులుగాను, అల్లూరి జోగిరాజు, యివటూరివీరభద్రరావుగార్లు కార్యదర్శులుగాను మరికొందరుకార్యనిర్వాహకసభ్యులుగాను యెన్నుకొబడ్డారు.

ఈ ప్రేమీ మండలిని రాష్ట్రీ సంఘంతో సంబంధపరుచుటకు తీర్మానించారు. అధ్యక్షులకు వందనాలతో సభ ముగిసింది. ఈసభ సర్వ విధాలా విజయం గావించుటలో క్రమపడిన తణుకుతాలూకా హిందీప్రచారకులగు శ్రీ కంభంపాటి సత్యనారాయణ గారు, శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారును అభినందనాలకు పాత్రులవుతున్నారు.

నగరసంకీర్తనము జాతీయపతాక ప్రతిష్ఠాపనము

నిన్న మధ్యాహ్నం హిందీ ప్రేమీ మండలికి వచ్చిన బాలురూ, బాలికలూ జాతీయ పతాకాలతో నగర సంకీర్తనం గావించారు. జాతీయవిద్యాలయమందు శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు జాతీయ పతాకాని ప్రతిష్ఠించారు.

క్రొత్తమాగాణికి నీరు

గుంటూరుజిల్లా కలెక్టరుగారు యింజనీరుగార్ల వద్దకు రైతుల రాయబారం

గుంటూరుజిల్లా రైతుసంఘంవారిట్ల

భారత రైల్వేలు

యుద్ధప్రయత్నముల సహాయము

వార్షికసమావేశంలో సర్ ఆండ్రూక్లో ఉపన్యాసం

ఢిల్లీ, నవంబరు 15:—

భారతరైల్వేల కాన్ఫరెన్సు సంఘానికి యీ సంవత్సరానికి బెంగాలు నాగపూరు రైల్వేయే జెటు ఎం. డంకన్ గారిని అధ్యక్షునిగా యెన్నుకున్నారు డంకనుగారి రీవాళపాద్దున్న ఢిల్లీలో భారతరైల్వే కాన్ఫరెన్సు వార్షికసభను ప్రారంభించారు. ఇండియాప్రభుత్వం కమ్యూనికేషనులశాఖ సభ్యులు సర్ ఆండ్రూక్లో ఈ శాఖ కార్యదర్శి ఎస్. ఎస్. రాయి, ఢిల్లీ ఛీఫుకమిషనరు, గారున్ను చాలా రైల్వేల డైరెక్టరులు మేనేజరులు ఆఫీసరులు మొదలగువారున్ను సంఘసభ్యులున్ను యీ సభకు వచ్చారు.

సర్ ఆండ్రూక్లోగారు సభలో ఈలాగు చెప్పారు. "యుద్ధంవల్ల యిండియాలోని రైల్వేల కిప్పటివర కేమీ యిబ్బంది కలగలేదని గత వార్షికసభలో నేను చెప్పాను ఆ స్థితి యిప్పుడు మారిపోయింది. అనేకవిధాలుగా రైల్వేకంపెనీలవా రిప్పుడు అత్యధికమైన త్యాగంచేస్తున్నారు. వసతులు తగ్గిపోయాయిగాని పనులు చాలా అధికమయినాయి. రైల్వేకంపెనీలవారు యుద్ధసామగ్రుల నిర్మాణం నిమిత్తం మూడు పెద్ద వర్కుషాపులను దొరతనంవారికి వశపరిచారు, రైల్వేలవారి తక్కిన వర్కుషాపులలో కూడా నేనలకు కావలసిన వస్తువులే విస్తారంగా తయారవుతూవున్నాయి. రైల్వేలవారి వర్కుషాపులలోని పనివారిలో 13000 మంది యుద్ధ సామగ్రులనే తయారుచేస్తున్నారు. మరి పెక్కువేల మంది వర్కుషాపులలోను, రైల్వే మిలిటరీ దళాలలోను పనిచేయడానికి క్రొయినింగును పొందుతున్నారు ఈకంపెనీలతాలూకు రైలు పట్టాలు మొదలైనవాటిని కొన్నిటిని దొరతనవారు విదేశాలకు పంపించారు. మా కొన్నిటిని ఇండియా దేశరక్షణ కార్యాల నిమిత్తంవుపయోగిస్తున్నారు. రైల్వేకంపెనీలవారు తమపరికరాల సింకా చేయు రెట్లధికంగా దొరతనంవారికి వశపరిచారు. అతి విశాలమైన భారత దేశరక్షణ నిమిత్తం యీ కంపెనీలవారు తమ సామగ్రులను స్టోరులను కూడా దొరతనంవారికి వశపరిచారు. 200 ఇంజనులను 10000 రైలుబళ్ళను యితర పరికరాలను వీరిప్పటివరకు దొరతనంవారికి వశపరిచారు. కొత్త రైళ్లు, బళ్లు, భవనాలు మొదలైనవాటి నిమిత్తం దొరతనంవారిప్పుడు ఉక్కును మిక్కిలి తక్కువగానేవాడుతున్నారు. అనుభవం గల నిపుణులైన పనివాండ్రసంఖ్యకూడా యిప్పుడు చాలా తక్కువగానేవుంది. రైల్వే ఆఫీసరులలో 200 మంది యిప్పుడు దేశరక్షణ శాఖలోను, సప్లయి శాఖలోను పనిచేస్తున్నారు. రైల్వేమిలిటరీ దళాలలో పనిచేయడానికి 20000 మందికి రైల్వేకంపెనీలవారు క్రొయినింగు యిస్తున్నారు. రైళ్లలో ప్రయాణీకుల రాకపోకలన్నూ, సరుకుల రాకపోకలన్నూ చాలాఅధికమయినాయి. గత 12 నెలలలోను నేనల నిమిత్తమున్నూ యుద్ధఖైదీల నిమిత్తమున్నూ రైల్వేకంపెనీలవారు 2000 స్పెషలు క్రొయినులను నడిపించారు. దేశంలో సివిలు పరిశ్రమల నిర్మాణం కూడా చాలా అధికమయింది అందరికీ పనులు దొరకడంవల్ల సామాన్య ప్రజలకు ఆదాయం అధికంగా లభిస్తూ రోడ్లమీద స్టీమరులమీద రాకపోకలకు నిరోధాలు యేర్పడ్డాయి. అందువల్ల కూడా రైల్వేకంపెనీలకు పని చాలా అధికమయింది.

యుద్ధంవల్ల ప్రజలకుకూడా చాలా యిబ్బందులు కలుగుతున్నాయి. ఉద్యోగులకు కార్యభారం చాలా అధికమయింది. ప్రత్యేక ప్రావీణ్యం కలవారు చేయవలసిన పనులు కూడా అపరిమితంగానే వున్నాయి. ఇండియాలో కితోన్నతి దుస్సహంగానే వుంటుంది. ఉద్యోగులకిప్పుడు తీరుబడి లభించడంలేదు. పరిస్థితులుకూడా కొన్నిచోట్ల అనుకూలంగావుండవు. ప్రజలు వీరికష్టాలను గుర్తించడాని కవకాశాలులేవు అందువల్ల వారు వీరిని తరుచుగా నిందిస్తూనే వుంటారు. సంగతిసందర్భాలను తెలుసుకోగలిగినవారందరు రైల్వేకంపెనీలవారు చేస్తున్న బ్రహ్మాండమైనపనినిగుర్తించి వారిని ప్రశంసిస్తూనేవున్నారు. మనకష్టాలు తుదిమట్టలేదు. ముందున్నది ముసల్లపండగ. వ్యక్తులుకూడా చాలా త్యాగంచేస్తున్నారు. రైల్వేలలో కిందివుద్యోగులకందరికి జీతాలు హెచ్చుచేయబడెను. ధరలు చాలా పెరిగిపోవడంవల్ల ఆఫీసరులకున్నూ నాన్‌గెజెటెడ్ వుద్యోగులకున్నూ ఆదాయంకంటె వ్యయం చాలా అధికమయింది. చాలామందికి ఆప్తబంధువుల వియోగంకూడా కలిగింది. ఆందోళనలు చాలా అధికమైనాయి ఇటువంటి పరిస్థితులున్నూ కష్టాలున్నూ కలుగుతాయని యిదివరకు మనవన్నూ అనుకొనివుండలేదు. ఈమహాప్రపంచంలో గాలి యిచ్చినకొద్దీ తూర్పుపడమరగంగలోవున్నాగు ఈ సంవత్సరములో చాలామంది గ్రుడ్డివ్వ ఆఫీసరులు చనిపోయారు చాలామందికి బిరుకూడా లభించాయి ఇంటర్నేషనల్ ఉపసంఘం స్పెషలు ఉపసంఘాలు మొదలయిన సంఘాలవారందరూ నివేదికలను పంపారు. యుద్ధంవల్ల కార్యభారం చాలా అధికమయింది గనక కాలం యొక్క విలువ చాలా అధికమయింది. అందువల్ల నే సభలో దీర్ఘోపన్యాసం చెయ్యలచుకోలేదు. రెండురోజులలో ఈసభ ముగింపబడును. సర్ ఆండ్రూగారు గత వార్షిక సభలో నూచించిన ప్రకారం ఈ సంవత్సరం అన్ని రైల్వేలవారున్నూ అత్యధికమయిన త్యాగంతో యీ సభలో పనిచేశారని సర్ ఆండ్రూగారే తెలిపివున్నారు. ఈసంఘం ప్రధానకార్యదర్శి డేవుగారు నాకు చాలా సహాయం చేశారు. వీరికిన్నీ తక్కినవారికందరికిన్ని నేను కృతజ్ఞతను తెలుపుతున్నాను. రయిల్వేబోర్డువారున్నూ ట్రాన్సపోర్టేమను సభ్యుడు రాపర్ గారున్నూ కూడా చాలా సహాయంచేశారు.

(అ. ప్రె.)

బందరులో గీతామహోత్సవము

శ్రీకృష్ణాచార్యులవారికి అర్ధచేనూటపదహార్లు సన్మానము : బ్రహ్మరథము

(స్వకీయవిలేఖరి)

బందరు, నవంబరు 14:—

శ్రీమదవధాని శిరోమణి కాశీకృష్ణాచార్యులవారి గీతోపన్యాసములు బందరునందు నిన్నటిరోజున మహావైభవముతో ముగిసినందున తత్సందర్భమున బందరు గొడుగుపేటలో గీతామహోత్సవము జరుపబడెను. శ్రీ ఆచార్యులవారికి అర్ధచెయ్యిన్నిన్నూటపదహార్లు, కాశ్మీరశేల్వలు, కానుకలు, వస్త్రములును భక్తితో సమర్పింపబడెను. పలువురు బ్రాహ్మణులు, వైశ్యరత్నములు, బీదలును, భోజనాదులచేత సత్కరింపబడిరి.

శ్రీ ఆచార్యులవారును, ఆచార్యులవారి సతీమణియును, సాయంకాలము బ్రహ్మరథమర్యాదలతో నూరేగింపబడిరి. ఊరేగింపులో గోవులు, వేదఘోషములు వేదవేత్తలు మంగళవాద్యములును ముందునడువగా శ్రీ భావనారాయణస్వామి దేవస్థానమునుండి శ్వేతఛత్రములు మొదలగు ఆస్థానమర్యాదలు అందుకొనెను. శకటమునందు శ్రీకృష్ణవిగ్రహము భగవద్గీత, భాగవతమును, ముందు మర్చబడియుండెను ఊరేగింపు మున్నూరుకు సాగినంత శ్రీ ఆచార్యులవారికి, అచ్చటచ్చట పుష్పహారములు, పుష్పములు, చందనాది సత్కారములు, హారములు ఒసంగబడెను.

శ్రీ ఆచార్యులవారిని సత్కరించుటకు సమావేశమయిన సభయందు శ్రీ రావుబహద్దురు సెడింబి హనుమంతరావుపంతులుగారు శ్రీ ఆచార్యులవారిని వేనోళ్ల కొనియాడిరి. శ్రీ ఆచార్యులవారు మహాపండితులు, కవులు, బహుభాషావేత్తలు, సర్వకలావిదారితులు—మహామేధావులు అనిరి. వారుజన్మతః ఉపాధ్యాయులు. ఎట్టి గహనమైన విషయమునైన నిమిషములో గ్రహించి, బోధచేయుటయందు అసాధారణప్రజ్ఞగలవారు. వారుశతస్సంవేశమంతయునే గాక, బయటకూడ విస్తరించినది. అట్టివారు మన బందరువారైయుట మహాభాగ్యము. గర్వకారణము. వారు మనకిచ్చట 8 మాసములనుండి, గీతాతత్వమును ఉపదేశించుట అనునది మనపూర్వసుకృతము అని చెప్పి పురజనుల పక్షమున వారికి వందనముల నర్పించి, ఈశ్వరుడు వారికి చిరాయురారోగ్యములు నిచ్చుగాతమనకోరిరి. శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు, సబ్బవీసు కృష్ణరావుగారు, రామారి తీర్థాచార్యులు, వెంకటరమణాచార్లుగార్లును మాట్లాడిరి. శ్రీ ఆచార్యులవారు ఉచితరీతిని పత్యుత్తరమిచ్చిరి.

మేడలనుకట్టుకొనినవాటిలోనివసించగోరేవారి ఆశలన్నీ చివరకు ఆడియాశలే అవుతాయి. మనకు భయంలేదనుకొనేవారికి ప్రమాదాలధికమవుతాయి కష్టపడి పనిచేసేవారికి ఉత్సాహం చాలా అధికమవుతుంది. ప్రపంచ చరిత్రలో ప్రస్తుతకాలం మిక్కిలి ముఖ్యమైనది. ఇటువంటికాలంలో మనం జీవించి వుండగలగడం గొప్ప అదృష్టమే. మనం చిన్నతనంలో ఆశించినవాటికంటే అత్యధికంగా సేవచేయడానికిప్పుడు మనకు అవకాశం కలిగింది. ఇంతటి గొప్ప యుద్ధం యిదివరకెన్నడూ కూడా జరగలేదు. దానివల్ల తేలెఫలితం మనతరంవారికి మాత్రమే గాక భావితరాలవారికి కూడా వర్తిస్తుంది. ఇటువంటి సమయంలో పనిచేయగలగడమే గొప్ప బహుమానం ఈయుద్ధంలో విజయం కలిగితే కలిగినే బహుమానం సంగతి మరి చెప్పేదేమిటికి? నొప్పార్యాగం చెయ్యడంలో మన మందరము చిత్తశాంతిని ధైర్యమును నాదాగ్రహమును కలిగివుండవలెను. ఎన్నటికి లొంగిపోగూడదు.

డంకన్‌గారి ఉపన్యాసం

ఈసభకు అధ్యక్షత వహించిన డంకనుగారిలాగు చెప్పారు.

మాసంఘానికి వేసిన స్పెషియలు గారిప్పుడు మధ్య తూర్పుప్రదేశంలోవున్నారు ఈ సంవత్సరములో చాలామంది గ్రుడ్డివ్వ ఆఫీసరులు చనిపోయారు చాలామందికి బిరుకూడా లభించాయి ఇంటర్నేషనల్ ఉపసంఘం స్పెషలు ఉపసంఘాలు మొదలయిన సంఘాలవారందరూ నివేదికలను పంపారు. యుద్ధంవల్ల కార్యభారం చాలా అధికమయింది గనక కాలం యొక్క విలువ చాలా అధికమయింది. అందువల్ల నే సభలో దీర్ఘోపన్యాసం చెయ్యలచుకోలేదు. రెండురోజులలో ఈసభ ముగింపబడును. సర్ ఆండ్రూగారు గత వార్షిక సభలో నూచించిన ప్రకారం ఈ సంవత్సరం అన్ని రైల్వేలవారున్నూ అత్యధికమయిన త్యాగంతో యీ సభలో పనిచేశారని సర్ ఆండ్రూగారే తెలిపివున్నారు. ఈసంఘం ప్రధానకార్యదర్శి డేవుగారు నాకు చాలా సహాయం చేశారు. వీరికిన్నీ తక్కినవారికందరికిన్ని నేను కృతజ్ఞతను తెలుపుతున్నాను. రయిల్వేబోర్డువారున్నూ ట్రాన్సపోర్టేమను సభ్యుడు రాపర్ గారున్నూ కూడా చాలా సహాయంచేశారు.

(అ. ప్రె.)

దియోలీ నిరాహారదీక్ష

శ్రీ భుల్లాభాయి దేశాయిగారి విజ్ఞప్తి

పరిస్థితి మహాత్మునికి తెలుపబడుట

న్యూఢిల్లీ, నవంబరు 15: —

ఇంకా నిరాహారవ్రతం సాగిస్తున్న దియోలీ ఖైదీల కోర్కెలను తృప్తిపరచమని మహాత్మా గాంధీగారు ప్రభుత్వానికి గావించిన విన్నపము గూర్చి శ్రీ భుల్లాభాయి దేశాయిగారు బొంబాయికి పయనం కావటానికి పూర్వం యిట్లు ప్రకటనలో దెలిపిరి.

మహాత్మా గాంధిగారి కోర్కెను సంబంధించిన సమస్య క్లిష్టమైనది గాకపోవుటవల్ల దానిని తృప్తిపరచటానికి ప్రభుత్వమునకు కష్టమేమీయుండకూడదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ ప్రభుత్వాల, సిఫారసులన బట్టి దియోలీ ఖైదీలకు తరగతులు ఏర్పరచిన సంగతి తెలిసియేయున్నది.

దియోలీలో యిపుడు నిరాహారవ్రతం సాగిస్తున్న ఖైదీలు తమ రాష్ట్రాలకు పంపబడిన మీదట కూడా యథాప్రకారం సౌకర్యాలు యివ్వాలని వారు కోరుచున్నారు. రాష్ట్రీయ ప్రభుత్వాలు మొదట తాము చేసిన సిఫారసులకే విరుద్ధంగా యిపుడేలతమరాష్ట్రాలలోనే డిటినియ్యాలను వేరేవిధంగా చూడటంలో న్యాయం దోచలేదు.

మానవులపట్ల జాపవలసిన కారుణ్యభావంపైన మహాత్ముని విజ్ఞప్తి ఆధారపడుచున్నది. దానితో మనఃపూర్వకంగా ఏకీభవిస్తూ దియోలీ నిరాహారసమ్మెను అంతమొందించటానికి ఇండియాప్రభుత్వం వెంటనే చర్యగైకొనాలని కోరుచున్నాను. మహాత్మాగాంధిగారు తెలిపియున్నట్లు యీవిషయంలో ఆలసించటానికి వీల్లేదు. పంజాబు డిటినియ్యాలు తమప్రభుత్వంనుండి వాగ్దానం కోరుచున్నయెడల పంజాబుప్రభుత్వంవారి కోర్కె అనుసరించి వాగ్దానమొసగి అనవసరమగు కష్టాలను తొలగించుట మంచిది.

మహాత్మునికి శ్రీమంగల్‌సింగు తంతి

దియోలి మకాములో నిరాహారవ్రతుల గూర్చి వివరాలు దెలుపుతూ సర్దారు మంగల్‌సింగుగారు మహాత్మాగాంధిగారికి నొకతంతి పంపియున్నట్లు తెలుస్తున్నది

రాష్ట్రీయ ప్రభుత్వాలతో ఆలోచింపబడుచుండుట

న్యూఢిల్లీ, నవంబరు 15:—

పత్రికా ప్రకటనయిట్లు దెలుపుచున్నది

దియోలీనుండి వచ్చిన తుదివార్తలు బట్టి యింకా నిరాహారవ్రతం సాగిస్తున్న సెక్యూరిటీ ఖైదీల ఆరోగ్యం సంతృప్తికరంగా నున్నట్లు తెలిసెను. ఒకఖైదీ ఆరోగ్యం మాత్రం బాగాలేక నవంబరు 14 వ తేదీ: అతడు విడుదల చేయబడినట్లు పత్రికలలో అపుడే ప్రకటింపబడెను. ఖైదీలలో అధికసంఖ్యాకులు నిరాహారనమ్మెమానుటతోడనే వారి కోర్కెల విషయమై ఇండియా ప్రభుత్వం రాష్ట్రీ ప్రభుత్వాలతో ఆలోచనలను సాగించడం మొదలుపెట్టెను. రాష్ట్రీయ ప్రభుత్వాల అభిప్రాయాలు తెలియగనే ఆలస్యం లేకుండా ఆ విషయాలు ఆలోచించబడును.

చెడుగుడు పోటీవందెములు

కొవ్వూరు, నవంబరు 11:—

ప్రతిసంవత్సరము జరుగు ఆంధ్రా చెడుగుడు పోటీవందెములలో మొన్నటిదినమున కెర్రిబుల్‌సిక్సు ఆఫ్ ఫ్రండ్సు యూనియన్ క్లబ్ (పెద్దాపురం)వారును, సంస్కృత కళాశాల విద్యార్థులను, మధ్యాహ్నం కె. సత్యనారాయణ మెమోరియల్ టీమున్ను రాజమండ్రి లైట్‌టీమ్ (కొవ్వూరు)న్ను, నిన్నటిదినమున సంస్కృతకళాశాల విద్యార్థులున్ను, సెంబుస్సాటీమ్ (కొవ్వూరు)న్ను పోల్చునగా సంస్కృతకళాశాల విద్యార్థులున్ను, కె. సత్యనారాయణమెమోరియల్ టీమ్‌వారున్ను గెలుపొందిరి. సాయంకాలమున ఫైనల్సు ఆడబడెను. అందు సంస్కృతకళాశాల విద్యార్థులు గెలుపొందిరి. టోర్నమెంట్సు సెక్రటరీగా రైన శ్రీ గాదిరామారావుగారు విన్నర్సుకప్పున్ను, రన్నర్సుకప్పున్ను తీసికొనవచ్చి ఇరుపక్షములవారికి బహూకరింపమని కళాశాల ప్రధానాధ్యాపకులయిన శ్రీ జటావల్లభుల పురుషోత్తం యం. ఎ. గారిని కోరగా శ్రీ పురుషోత్తంగారు ఇరుపక్షముల వారికిని బహూకరించిరి. గెలుపొందినవారు కప్పునుచేబూని బ్యాండు వాద్యములతో నూరేగిరి. సాయంకాలమున కళాశాల ఆవరణలో శ్రీ పురుషోత్తంగారి అధ్యక్షతను విద్యార్థులందరు సమావేశమయి ఆటలో గెలుపొందిన కప్పును కళాశాలకు బహూకరించిరి. పురుషోత్తంగారు కప్పును స్వీకరించి, విద్యార్థులు ఆటలో చూపిన నేర్పరితనమును కొనియాడుచు ప్రతిసంవత్సరమును పోటీపందెములు పెట్టుచున్నటువంటి కళాశాల విద్యార్థియైన శ్రీ గాదిరామారావుగారి ఉదారత్వమును కొనియాడిరి. అధ్యక్షుని వందనములతో సభముగిసెను. గౌరవార్థము కళాశాల మూయబడెను. (స్వ. వి.)

దియోలీ నిరాహారదీక్ష

కొలంబో రబ్బరు

కొలంబో, నవంబరు 15:—

నేడు రబ్బరువెల చాప 56.

క్రేప్ 57½ సెంట్లు.

నిన్నటి ముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 32/50

కొబ్బెరనూనె తెల్లది (యఫ్. ఓ. బి. టన్ను 1-కి) రూ. 320/00 (నామకం)

(అ. ప్రె.)

బొంబాయి పంటలు

బొంబాయి, నవంబరు 15:—

గోధుమలు	(మే)	రూ 6-15-6
అవిశెగింజలు	(మే)	రూ 9-0-6
వేరుసెనగలు	(ఫిబ్ర)	రూ 44-8-0

(అ. ప్రె.)

విదేశధరలు

(యూటరు ప్రత్యేకసర్వీసు)

లండను మారకము

లండను, నవంబరు 15:—

	తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు		4.02-1/2	4.02-1/2
టు		4.03½	4 03½
,, మాడ్రిడ్		40.50	40.50
,, మాంట్రియల్		4.43/4.47	4.43/4 47
,, బరకాసు		17.30/17.40	17.30/17.40
,, బొంబాయి(కొ)		1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)		1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, నవంబరు 15:—

	శుక్రవారము క్లోజింగు	శనివారము క్లోజింగు
డిసంబరు	16.09/16.10	16.13/16.13
జనవరి 1942	16.11/16.11	16.15/16.15
మార్చి	16.31/16.31	16.27/16.28
మే	16.38/16.40	16.33/16.33
జూలై	16.32/16.35	16.30/16.30
అక్టోబరు	16.39/16.39	16.33/16.33
మధ్యరకము హాజరు	17.19	17.29

March (Highest) 16.36 at 10.00

,, (Lowest) 16.26 at 11.18

న్యూయార్కు మారకం

న్యూయార్కు, నవంబరు 15:—

వెనుకటి ముగింపు నేటి ముగింపు

జి. టి. న్యూయార్కు	లండనుమీద	4.03¾ 4.03¾

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, నవంబరు 15:—

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% 1948/52 98/2, 3% ఋణము 1941 100/-, 3% 1951/54 99/13, 3% 1963-65 95/-, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/-, 3½% ఋణము 1947/50 108/4, 4% 1943 108/12, 4% ఋణపత్రం 1960-70 110/15, 4½% 1955-60 114/13, 5% 1945-55 111/-, 3% 1946 102/-

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 888/12, బొంబాయి కలంకారి 1411/4, సెంట్రల్ ఇండియా 448/0, సెంచరీ 484/-, కొలాబా 249/8, గోకాక్ 282/-, ఇండియన్ స్లీచింగ్ 179/-, కోహినూర్ 575/-, ఫోనిక్సు 480/-, షోలాపూరు 5100/-, సింప్లెక్సు 197/8, స్వదేశీ 498/-, విష్ణుమిల్లు మూది 1555/-,

మిశ్రమములు

అల్‌కాక్ 635/-, బిలాపూర్ షుగర్ 252/-, బొంబాయి, బర్మా 548/12 బొంబాయి బర్మా (కొత్తది) 186/4 బొంబాయి స్టీం 480/, బొంబాయి టెలిఫోన్ 85/-, బొంబాయిట్రామ్ 149/-, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 3-8-0, సింధియా స్టీం 28/12, శివరాజ్‌పూరు 46-0-0, ఆంధ్రవల్లి 1740/- తాతా పవర్ 1795/-, తాతా హైడ్రో 183/-, తాతా స్టీల్ (డిఫర్డు) 2180/-, తాతా (ఆర్డినరి) 409/8, ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్ 122/-, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ 35/-, బర్మా కార్పొరేషన్ 4/9/0 ఇండియన్ కాపర్ 2/8/6, ఎలక్ట్రిక్ ఆజ్మీరు 12/14, బొంబాయిసుబర్బను 188/2

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 166/12 న్యూ ఇండియా ఇన్షురెన్సు 56/8, తాతా స్టీల్ 1-వ ఋణము 216/4

,, 2-వ ఋణము 158/12

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి 55/-, ఇంపీరియల్ పూర్తిగాచెల్లించినది 1626/4, సగముచెల్లించినది 402/8, బ్యాంకు ఆఫ్ ఇండియా 149/-, రిజర్వు బ్యాంకు 109/0

నాభద్రతకు మరియు మీభద్రతకు

ప్రతివారికి తెలియు పద్ధతి

యుద్ధము మీకు ప్రీతిపాత్రులయినవారిని సమీపించుచున్నది. అందువలన వారి జీవితములను రక్షించుటకు, మిమ్ములను, మీ ఆస్తిని, మీ భవిష్యత్తుత్తిమితమును కాపాడుకొనుటకు ఇప్పుడు మీ శక్తి యందున్న దంతయు చేసితీరవలెను. దుర్రాక్రమణను ఎదిరించుటకు ఇండియాకు సహాయముచేయుటకు మీకు శక్తియున్నది. మీకు విలువయగువాటిని రక్షించుకొనుట మీ శక్తికి లోబడినది. అయితే కాలమును వ్యర్థముగా గడపుటకు వీలులేదు.

కొనుడు డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లు

వెచ్చించబడిన ప్రతిఅణా ఇండియా-సైన్యమును, నౌకాదళమును విమాన-దళమును నిర్మించుటమూలమున, ఇండియాను, శత్రు దుర్రాక్రమణను ఎదిరించుటకు శక్తిగలదానినిగా చేయును.

రూ. 10/- డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లు ఒక్కొక్కటియు రూ. 3/9/- లాభము ఇచ్చును. అన్ని వివరములు తపాలాఫీసునందు దొరకును.

61-69-TG.

గోండారుకు ఉచ్చుమరింత బిగింపబడెను

శత్రుస్థావరములందు బ్రిటిషుసైన్యాలు చొరబడెను

సైగోబి, నవంబరు 15:—

అబిసీనియాలో ఇటాలియను లతుది శిబిరమగు గోండారుకు ఉచ్చుమరింత బిగింపబడెననియు, బ్రిటిషు సైన్యం టెక్రోబక్ కులుక్బర్‌వద్ద శత్రుస్థానములను చొచ్చుకొని పోయినవనియు, జాంగారును ఇటాలియనులు ఖాళీచేశారనియు మధ్యప్రాచ్య ప్రకటన దెలుపుచున్నది.

సెర్కాస్సు, గోర్గారాను పూర్తిగా ఇటాలియనులు ఖాళీచేస్తున్నారని కూడా నమ్మబడుచున్నది.

అజోజో విమానాశ్రయానికి నూడుమైళ్లు పశ్చిమోత్తరమున శత్రుస్థానాలపై ఆర్. ఎ. యఫ్. విమానాలు దెబ్బతీసెను. కులుక్బర్, కొలాడిబాలుకూడా జయప్రదంగా బాంబు చేయబడెనని ఈప్రకటన దెలుపుచున్నది.

బెంగాజీ డెర్నాలమీద బ్రిటిషువిమానదాడి

శత్రు విమానాశ్రయాలు బాంబుచేయబడెను

కైరో, నవంబరు 15:—

బెంగాజీ, డెర్నా, బార్డియా లందలి లక్ష్యాలను, బార్సె, మెగ్రూబాలందలి శత్రు విమానాశ్రయాలను గురువారంరాత్రి ఆర్. ఏ. యఫ్. విమానాలు బాంబుచేసినవని మధ్యప్రాచ్య ఆర్. ఏ. యఫ్. ప్రకటన దెలుపుచున్నది. అబిసీనియాలో శత్రుస్థావరాలు బాంబులతోను మరఫిరంగులతోను దెబ్బతీయబడెను.

నాజీబాంబరు కూల్చబడుట

లండన్, నవంబరు 15:—

ఇంగ్లండు తూర్పుతీరంలో యీవారాత్ర ఉదయం ఒక బ్రిటిషు పోరాటవిమానంచే నొక జర్మను బాంబరు సముద్రంలో కూల్చబడెను.

టోబ్రూకుపై డైవుబాంబరు దాడి

నష్టమేమీ కలుగలేదు

కైరో, నవంబరు 15:—

మధ్యప్రాచ్యయుద్ధప్రకటన యిట్లు దెలుపుచున్నది.

టోబ్రూకులో నవంబరు 18/14 రాత్రి శత్రువిమానసంచలనంగాని ఫిరంగులసంచలనంగాని లేకుండెను. ఉదయమున మాత్రం మన రక్షణల తూర్పుభాగమందు శత్రువు ఫిరంగులు తీక్షణంగా దెబ్బ తీసినవి. తరువాత అదే భాగమందు శత్రువు డైవుబాంబు చేసెను. వీటివల్ల నష్టంగాని ప్రాణాపాయంగాని కలుగలేదు.

మన పహరాదళాలకు శత్రువుతో తాకిడి లేకపోయెను. కలియబడి పోరాడటానికి శత్రువు యిష్టపడుటలేదని దానివల్ల అర్థమగుచున్నది.

సరిహద్దులో మన పహరాదళాలు శత్రు ఫిరంగులను కొంత ఎక్కుర్కొనెను. అక్కడ కూడా మన కేమీ నష్టంలేదు.

బ్రిటిషుపక్షంవారు 5 టాంకులు పట్టుకొన్నారు

లండను, నవంబర్ 15:—

కైరోవార్తలు:—గత దినం శత్రుదాడి విషయాలేదు. వైరృతిమూలగా టాంకులు నెదుర్కొనేందుకు శత్రుపక్షంవారు చేసే యత్నాలను మన పోలిషు సైన్యశాఖవారు ఎదిర్చారు. యుద్ధం జరిగింది. ఇటాలియనుల మరి ఇతరుల 5 టాంకులు పట్టుకొన్నారు. విశేషనష్టం శత్రువులకు కలిగింది. నలుగురు మన సైనికులకు దెబ్బతగిలింది. మిగతచోట్ల మనకు శత్రుభయ మేలేకుండెను. సరిహద్దున మామూలు కాపలా యుండెను.

(అ. ప్రె.)

ఫ్రెంచినౌకలలో యుద్ధసామగ్రులు

బ్రిటనుకు విచ్చే జవాటు

లండన్, నవంబర్ 14:—

ఈమధ్యను దక్షిణాఫ్రికాతీరాన బ్రిటిషు నౌకాదళమువా రెదిర్చిన నౌకలలో విచ్చేవారు యుద్ధసామగ్రుల జీరవేస్తున్నారని బ్రిటనుకు తెలిసింది.

సదరు నావలలో ఆహారపదార్థాలు తప్ప, యుద్ధసామగ్రులు తీసుకుపోవటంలేదని విచ్చేడియోద్వారా దెప్పారు. ఆ నావలలో తోళ్లు, గ్రాఫైటు, తోళ్లు బాసుచేసే సామగ్రులు, జర్మనీకి తక్కువగాఉన్నవి చేరవేయబడుతున్నవని తెలిసింది.

బహిష్టు వికారణమువల్ల నైన అగిపోయిన గర్భము మున్నగునవాటికి "ఋతుప్రవర్తిని" గవర్నమెంటు రిజిష్టర్డు, నిర పాయకరమైనది, ఒకరోజులో దర్శకపరచును, రు. 2/- "పర్యతి" సంతానసంరోధకునకు తాత్కాలికమునకు రు. 1/8-. శాశ్వతమునకు రు. 3/- Kaviraj R. N. Chakravarty, 24, Debendra Ghosh Road, Bhowanipore. Calcutta, Phone South 308

WANTED

WANTED 30 PAID AGENTS throughout Bezwada Municipal area, Nandigama Revenue Taluk including Jaggayyapeta Division, Tiruvoor and Nujvid Division, under our Branch Manager Mr. K. Purushothama Rao, Land Holder, residing at Bezwada, Post Bezwada, Bezwada Tq., Kistna Dist., Apply to the Indian Investment Trust Limited Ottapalam.

ఉ॥ఫ్రాన్సుపై ఆర్.ఏ.ఎఫ్. విమానాల దాడి

ఫిరంగిస్థావరాలు బాంబుచేయబడెను

లండన్, నవంబరు 15:—

ఆక్రమిత ప్రదేశము యీదినం ఆర్. ఏ. యఫ్. విమానాలచే బాంబుచేయబడెనని విమాన మంత్రిత్వశాఖ ప్రకటన దెలుపుచున్నది. పోరాట విమానాలు, బాంబర్లు యీవారాత్ర ఉత్తర ఫ్రాన్సుమీద దాడిజరపగా జయప్రదంగా డంకర్కువద్ద నొక ఫాక్టరీపై దెబ్బ తీసెను.

స్పిట్‌ఫైర్ విమానాలు యింకా యితర లక్ష్యాలమీద దెబ్బతీసి తిరుగు ప్రయాణమున నొక ఫాక్టరీని తునుకచెట్టెను. చెర్బోర్గు పెనిన్సులాలో తైలమును పరిశుద్ధపరచు కర్మాగారము బాంబుచేయబడెను. శత్రు ఫిరంగి స్థావరాలకు మరఫిరంగులతో తీవ్రంగా పోటు తగిలింపబడెను. మన పోరాట విమానాలు రెండు కనపడుటలేదు.

అబిసీనియాపై దాడి

లండను, నవంబరు 14.—

అబ్సీనియా:—దక్షిణాఫ్రికావారి విమానదళం వెళ్ళి మంగళవారం టానాసరస్సు ప్రాంతాల ఉన్న ఫెరోబర్‌పై బాంబులు వేయగా, కొంత నష్టం కలిగింది ఈదాడిలో వీరికి రెండు విమానాలే పోయాయి.

కామంటహిల్ పట్టుకొన్నారు

లండను, నవంబరు 4:—

ఆఫ్రికాలో గోండార్‌గా 13 మైళ్ళ దూరానా ఉన్న కామంటు హిల్‌ను పట్టుకొన్నామని జాయింటు కమాండు విమానశాఖవారు ప్రచురించారు.

జపాను ప్రత్యేక ప్రతినిధి
కార్యవిధాన ప్రకటన

ఆంధ్రపత్రిక

మాస్కో క్రిమియా రంగములందు
జర్మనుల యుద్ధం

15-వ ఆంధ్రరాష్ట్ర మహిళాసభ

శ్రీమతి సత్యనాధన్ సతిగారి అధ్యక్షతను కాకినాడలో జయప్రదముగా జరిగింది.



గుంటూరులో అక్టోబరు 31 వ తేదిన జరిగిన మహిళాసభకు అధ్యక్షత వహించిన మిసస్. అచ్యుతమీనన్ (కలెక్టరుగారి సతీమణి), తదితర మహిళామణులు.



ఇటీవల వుయ్యూరు యువరాజావారు వుయ్యూరు వచ్చినపుడు తీయబడినది.
మెడను పూలదండలు గలవారు యువరాజాగారు.



విశాఖపట్నపు పుమెన్స్ అసోసియేషన్ బ్రాంచివారి భవన నిర్మాణమునకు శ్రీమతి అంకితం రమాదేవి భాషోజీరావుగారు శంఖుస్థాపన గావించిరి. ఇది ఆ సందర్భమున తీయబడిన ఛాయాచిత్రము. (స్వ. వి.)

కుమారి పార్వతీ, కుమారమంగలం డా. పి. సుబ్బరాయనుగారి కుమార్తె ఆక్సుఫర్డులో చరిత్రఆనర్సు డిగ్రీ పొంది వచ్చెను.

యర్రవాడ జేయిలులోని రాజకీయ ఖైదీలు ఆహారం మానుట

పూనా, నవంబరు 15:—

డియోలీ నిరాహారవ్రతులనట్లు పానుభూతి దెలిపేందుకుగాను యర్రవాడ జేయిలులోని రాజకీయఖైదీలు యీదినం ఉపవాసం చేసిరి. (ఆ. ప్రె)

పండిత పంతుగారు
ఖాదీప్రదర్శనం ప్రారంభించుట

లక్నో, నవంబరు 15:—

పం॥రా॥ మాజీప్రధాని పండిత గోవింద వల్లభపంతుగారు లక్నోలో ఆమీను దౌలా పార్కునందు నవంబరు 21వ తేదీని ఖాదీ పారిశ్రామిక ప్రదర్శనం ప్రారంభోత్సవమును జరిపెదరు. (అ. ప్రె.)

మియాన్ ఇఫ్తికారుద్దీన్‌గారు

న్యూఢిల్లీ, నవంబరు 15:—

పంజాబు కాంగ్రెసు అధ్యక్షుడు మియాన్ ఇఫ్తికారుద్దీన్ గారు కలకత్తాలోరేపు జరిగే సోవియటుమిత్రుల సమావేశానికి అధ్యక్షత వహించేందుకు యీవారం కలకత్తాకు వెళ్లిరి. (అ. ప్రె.)

ఆంధ్రదేశమున, నూలు, గుడ్డలమిల్లులను స్థాపించవలెను

గుంటూరు వర్తకుల దూదిప్రెస్ కంపెనీ కనకోత్సవోపన్యాసములు

రా. సా. శ్రీ యస్. విరూపాక్ష శ్రేష్ఠిగారి అధ్యక్షత

రా. బ. జూటూరు రామయ్య శ్రేష్ఠిగారి ప్రారంభోపన్యాసము

"ఆంధ్రదేశమున నూలు గుడ్డల మిల్లులను స్థాపించి, ఆంధ్రదేశమున ఉత్పత్తియగు దూదిని యీ దేశమునందలి జనుల ఉపయోగార్థము నూలును గుడ్డలను తయారుచేయించి, విదేశములనుండి దిగుమతియగు గుడ్డల విలువ తగ్గించి హిందూదేశ ఆర్థికాభివృద్ధికి కారణభూతులుగా వుండుటకు యత్నించవలెనని ప్రార్థించుచున్నాను." అంటూ నిన్న నిచట జరిగిన గుంటూరు వర్తకుల దూది ప్రెస్ కంపెనీ కనకోత్సవ సభ కధ్యక్షత వహించిన రా. సా. యస్. విరూపాక్ష శ్రేష్ఠిగారు దీర్ఘోపన్యాసించిరి.

గుంటూరు వర్తక సంఘమువారు రాయలసీమవారి నీసందర్భమున నాహ్వానించిన నిట్టికార్యములతో రాయలసీమ సర్కారులకు పరస్పరమైత్రి ఏర్పడుననియు, ఆంధ్రరాష్ట్రము త్వరగా సిద్ధించుననియు రా. బ. జూటూరు రామయ్య శ్రేష్ఠిగారును, శ్రీ కొప్పరపు సుబ్బరాయ శ్రేష్ఠిగారును, రాజా సుబ్బరాయ శ్రేష్ఠిగారును తమ యుపన్యాసములందు జెప్పిరి.

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, నవంబరు 15:—

నిన్న సాయంకాలము దూదిప్రెసు కంపెని భవనములో గుంటూరు వర్తకుల దూది ప్రెస్ కంపెనీ కనకోత్సవము అత్యంత వైభవముతో జరుపబడెను. కనకోత్సవసభకు రావుసాహెబు శ్రీ యస్. విరూపాక్షశ్రేష్ఠిగారు రెవెన్యూ డివిజనలు ఆఫీసరు (నుడివాడ) అధ్యక్షత వహించిరి. సభాప్రారంభోత్సవము రావుబహదూరు శ్రీ జూటూరు రామయ్యశ్రేష్ఠిగారు కర్నూలు పురపాలక సంఘాధ్యక్షులు జరిపిరి. శ్రీ కొప్పరపుశ్రీసుబ్బయ్యశ్రేష్ఠి ప్రొద్దుటూరు మునిసిపలు వైయమన్ ఆర్యవైశ్యమహాసభాధ్యక్షులు, పైకంపెనిడైరెక్టరుల ఛాయాపటమును బహిర్గతమొనర్చిరి. సభకు పురప్రముఖులు వైశ్యప్రముఖులు విచ్చేసియుండిరి.

నిన్న మధ్యాహ్నము 2 గంటలకు శ్రీయుత తూనుగుంట్ల నాగరత్నంశ్రేష్ఠిగారింటి నుండి అధ్యక్షులవారితోను తదితరులతోను ఊరేగింపుజరుపబడెను.

ప్రారంభోపన్యాసము

ప్రార్థనకానాగానే శ్రీ రా॥ బ॥ జూటూరు రామయ్యశ్రేష్ఠిగారు (కర్నూలు పురపాలక సంఘాధ్యక్షులు) తమ ప్రారంభోపన్యాసమున నిట్లు చెప్పిరి.

ఈరోజు మీపట్టణములోని దూదిప్రెస్ కంపెనీ కనకోత్సవమును ప్రారంభించు గౌరవము నాకు సోదరభావముతో కంపెనీ వ్యవహారకర్తలు కలుగజేసినందులకు వారికి నాహృదయ పూర్వక వందనముల నర్పించుచున్నాను. నాకు వారు యీ గౌరవము నొసంగుటకు నేను అరుహుడనని యెంతమాత్రము తలంచను. నేను నాశక్తి సామర్థ్యముల కొలది చేయుచున్న స్వల్పప్రజాసేవ మీపట్టణములోని వర్తక బృందమువారు గొప్పగానంచి తమశ్రేయోభిలాషియైన నన్ను ఈవిధముగా గౌరవించ నుద్దేశించినట్లు నాకు తోచుచున్నది. మీ గొప్పపట్టణములోని ప్రజాభివృద్ధికొరకు నిర్మింపబడిన పౌరకార్యములను దేశాభ్యుదయము కలిగించు పలువిధములైన సంస్థలను దర్శించు భాగ్యముతోపాటు వర్తక ప్రముఖుల పరిచయము కలుగునవకాశ మిచ్చినందుకు మిక్కిలి సంతసించుచు మీపట్టణములోని నామిత్రులకు నేను కృతజ్ఞుడనై యుండగలను.

మీ పట్టణము మన ఆంధ్రదేశములో ప్రఖ్యాతి గాంచిన స్థలమై యుంటున్నది. మీ పట్టణములోని వర్తక ప్రముఖులలో కొందరు దేశసేవయం దేమి, వ్యాపార నిపుణతయం దేమి, సంఘాభివృద్ధికొరకు పాటుబడుటయం దేమి కీర్తిసంపాదించినవారు గలరు. మన ఆంధ్రదేశములో దేశసౌభాగ్యము పెంపొందింపజేయు నూతన యుద్యమములు, వాటి సంబంధమైన సంస్థలు సర్వసామాన్యముగా మీపట్టణమందే జన్మించియుంటున్నవి. యీ కనకోత్సవమును జరిపించుచున్న సంస్థ వారు తెలిసినంతమట్టుకు ఆంధ్రదేశములో ప్రథమమయినదని నమ్మకముగా జెప్పగలను.

ఇటువంటిసంస్థలు అనేక స్థలములలో క్రమేణా స్థాపింపబడుచు వ్యాపారాభివృద్ధి కాంక్షు మన దేశములో అన్ని ప్రాంతములలో కానవచ్చుచున్నది. మన దేశము ప్రపంచంలోని నాగరికతగల దేశముల నన్నింటిలో పారిశ్రామికాభివృద్ధి విషయమున చాలా వెనుకబడి యుండుచున్నది. ఇటీవల కొంతకాలముగా మన దేశములోని నాయకులున్న, రాజకీయ వేత్తలున్న ప్రజల ఆర్థికదుస్థితిని గమనించి దేశములో పలువిధములైన నూతన పరిశ్రమలు స్థాపింపచేసి దేశ దారిద్ర్యమును పోగొట్టి ప్రజల సంపత్తు హెచ్చింపజేయు ప్రయత్నములు ప్రభుత్వమువారు బూనులాగున గట్టిఆందోళన సలుపుచున్నారు. యే దేశమైనను అందలి జనులు సంతృప్తితో జీవితమును సుఖముగా గడుపుకొనుచు దుఃఖము లుచక్కగా నున్నపుడే ఆ దేశము నాగరికతకలిగి ముందంజవేయగలస్థితిలో నుండగలదు. మన తూర్పుఖండములోనే షుమారు 70 సంవత్సరముల క్రిందటివరకు అన్నివిధముల వెనుకబడియుండిన జపానుదేశము యిప్పటికాలములోని యాన్నత్యస్థితి అద్భుతమైన పరిశ్రమాభివృద్ధి వలననే చెందినదని అందరికి తెలిసిన విషయముగా నుండును. ప్రస్తుత ఘోరయుద్ధములో మునిగియున్న రష్యాదేశము 23 సంవత్సరములలో నూతనపరిశ్రమలు దేశమంతటను స్థాపించి దేశపు ఆర్థికబలము మిక్కుటముగా వృద్ధిపరచియుండెనని ప్రపంచమంతట తెలియును. యుద్ధానంతరం ప్రపంచములో సంఘాకర్షణజేయదగిన నూతనవికాసము జనించక తప్పదు. మన దేశములోకూడా రాజకీయ సాంఘిక ఆర్థికసంబంధములైన నూతనపరిస్థితులు యెన్నియో సంభవించబోవును. గనుక మన దేశములోని గొప్పధనవంతులు వ్యాపారనిపుణులు నందరు తోడ్పడి రాజకీయనాయకులను ప్రోత్సహించి మన దేశపుటార్థికస్థితి ప్రాబల్యము జేకూరుమార్గములు సాధించుట వారల ముఖ్య కర్తవ్యమని నేను తలచుచున్నాను.

కనకోత్సవము జరుపబడు యీ దూది ప్రెసు కంపెనివ్యాపారము 50 సంవత్సరములుగా ప్రపంచపరిస్థితులలో యెన్నిమార్పులు విపరీతములు అప్పటప్పటికి కలుగుచూవచ్చినను నిర్విఘ్నముగా జరిపించుచు పలువత్సరములు గొప్ప లాభదాయకమైన సంస్థగా జేయుట కంపెనీయజమానుల పట్టుదల కౌర్యదీక్ష నిర్మలమైన బుద్ధిసంకలితయు వెల్లడిచేయుచున్నవి. యీ కంపెని మొదలు రాయలసీమలో ముఖ్యపట్టణమైన బళ్లారి వాస్తవ్యులును, దేశసేవా పరాయణులు నగు శ్రీ॥ శ్రీ॥ రావుబహదూరు ఆ రాకటు సభాపతి మొదలియారుగారి ప్రేరేపణచే స్థాపింపబడి వారి ఆధిపత్యముననే కొంతకాలము వ్యవహరించబడి యుంటున్నది. ఇది రాయలసీమ వాస్తవ్యుడ నైన నేను గర్వింపతగిన విషయముగా తోచుచున్నను, గుంటూరు పురవర్తకుల విశాలహృదయముకూడా విశదపరచుచున్నది. రాయలసీమ నివాసియైన నన్ను యీ కనకోత్సవమును ప్రారంభించమని కోరుటకూడా గుంటూరుపట్టణ వర్తక ప్రముఖుల యుదారస్వభావమునకు తార్కాణముగా నుంటున్నది. మరియు యీ సంస్థ నడిపించుటలో పాల్గొనినవారిలో న్యాయవాద ప్రముఖులు కళాశాలలోని పేరువడసిన యుపాధ్యాయులు నప్పటప్పటికి నుండినట్టు కనుపడుచున్నది. యీ విధముగా విద్యావంతులు వర్తకనైపుణ్యతగలవారు యేకీభవించి జయప్రదముగా యింతకాలము యీ సంస్థను జరిపినది ప్రశంసనీయముగా నుంటున్నది. యీ పద్ధతిననే కులమత వైషమ్యములుగాని పరస్పర మనోవిభేదములుగాని జాపక అయికమత్యముతో యీసంస్థయొక్క పాలక వర్గమువారు ముందు వ్యవహారములను జరిపి భాగస్వాములకు తగులాభకరముగా వర్తింతురని నేను నమ్ముచున్నాను. అటుచేసిధర్మో యీసంస్థ అనేకవిధములైన యితర వ్యాపార సంబంధమైన సంస్థలకు మార్గదర్శకముగా నుండగలదు, గనుక మీపట్టణములోని వర్తకుల దూదిప్రెసు కంపెని దినదినాభివృద్ధి చెందిముందు ముందు గొప్ప ఔన్నత్యస్థితికి రాగలదని విశ్వసించుచు దైవానుగ్రహము యీ సంస్థపైన ప్రసాదించు లాగు కోరుచున్నాను.

తరువాత అధ్యక్షులవారికి, శ్రీయుతులు రా॥ బ॥ జూటూరు రామయ్యశ్రేష్ఠిగారికి, శ్రీ కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారికి, సంద్యాల పురపాలక సంఘపు ఉపాధ్యక్షులు శ్రీయుత రాజా పెద్దసుబ్బరామయ్య శ్రేష్ఠిగారికి, నూతనముగా ఎన్నుకోబడ్డ నరసరావుపేట చేరుమను శ్రీయుత నాగసపు కృష్ణమూర్తిగారికి, పుష్పమాలలు వేయబడెను.

కంపెని మ్యానేజింగు డైరెక్టరగు శ్రీయుత తూనుగుంట్ల నాగరత్నంగారు శ్రీ కొప్పరపు సుబ్బయ్య శ్రేష్ఠి, రా॥ బ॥ విరూపాక్ష శ్రేష్ఠి, (అధ్యక్షులు.) జూటూరు రామయ్యశ్రేష్ఠి, గార్లకు స్వాగతపత్రములు అర్పింపబడెను. స్వాగతపత్రములు పొందినవారు ఉచితరీతిని జవాబొసంగిరి.

శ్రీయుత వై. నరసయ్యగారు ఈ కనకోత్సవ సందర్భమున వ్రాసిన పద్యములు చదివిరి.

తరువాత గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులగు రా॥బ॥ తెల్లాకులజాలయ్యశ్రేష్ఠిగారు స్వాగతపత్రములు పొందినవారి చరిత్ర క్లుప్తముగా జెప్పుచు, సభకువిచ్చేసిన రాజసుబ్బరామశ్రేష్ఠి, నాగసపు కృష్ణమూర్తిగార్లకు తమ హృదయపూర్వకమైన వందనము లాచరించుచూ, కంపెనితరపున స్వాగతమొసగిరి.

తరువాత కంపెని మేనేజింగు డైరెక్టరగు శ్రీయుత తూనుగుంట్ల నాగరత్నముగారు, కనకోత్సవనివేదికను చదివిరి.

తరువాత శ్రీ కొప్పరపుసుబ్బయ్యశ్రేష్ఠిగారు, కంపెనీడైరెక్టర్ల ఛాయాపటము బహిర్గతమొనర్చిరి.

ఈసందర్భమున ఈక్రిందివారిఛాయాపటములు బహిర్గతమొనర్పబడెను.

శ్రీయుతులు తాడేపల్లి వెంకటనారాయణశ్రేష్ఠి, నూనె అంకమ్మశ్రేష్ఠి, నేరెళ్ల వెంకటాద్రి, రా॥బ॥ తెల్లాకుల జాలయ్య, తూనుగుంట్ల నాగరత్నం, రా॥సా॥ జూలూరు వెంకటరత్నంపంతులు, గోనుగుంట్ల అంకాపు శ్రేష్ఠి, అలపాటి నాగయ్యశ్రేష్ఠి, మండవ శేషగిరిరావుశ్రేష్ఠి.

తరువాత సభకు విచ్చేసినవారు అల్పాహారవిందునందు పాల్గొనిరి. సుమారు 200 మంది హాజరైరి.

శ్రీయుతులు ఉప్పుటూరి పున్నయ్య సప్త యం. యల్. సి. గారు ఈసందర్భమున మాట్లాడుచు, కంపెని డైరెక్టర్లను అభినందించుచు, ఈ కనకోత్సవము, ఆంధ్రదేశములో యింత జయప్రదముగా ఎక్కడా జరుగలేదనియు, యికను ఈకంపెని పాలక వర్గమువారు ఈ సమయమందు దేశీయపరిశ్రమలను ప్రోత్సహించి, వర్తకమంతయు తమద్వారా సాగించవలెననియు, ఆర్థిక స్వాతంత్ర్యము బడయవలెనని చెప్పిరి. ఈ సందర్భమున ప్రభుత్వంవారు మనపరిశ్రమ గూర్చి చూపిన ఉపేక్ష భావమును ఖండించిరి.

తరువాత ఆదినారాయణసుప్తగారు, ఈ సందర్భమున ఈ కనకోత్సవము రాయలసీమలో ముఖ్యులైన వైశ్యబృందమువారుసలుపుట సుదినమనియు, ఈ కంపెని స్థాపకులుకూడా బళ్లారివారు కావున, రాయలసీమవారికి తగిన కృతజ్ఞత పూర్వక వందనములు గుంటూరు ప్రజలు అర్పించుచున్నారని నుడివిరి. మరియు ఆంధ్రదేశములోనున్న వైద్యప్రముఖులు అందరు చేరి తమ నిల్వధనము ఒకచోట ప్రోగుచేసి, ఆ ధనమును భారతీయ పరిశ్రమాభివృద్ధికి సద్వినియోగము చేయవలెనని కోరిరి.

శ్రీయుతులు మద్ది వెంకట సుబ్బయ్య, తూ॥ రామస్వామి, పరిపాటి వెంకటత్నం, సుబ్బరాయుడుగార్లు, కంపెని డైరెక్టర్ల అభినందించుచు. యితర విషయాలు గూర్చి మాట్లాడిరి.

రాయలసీమ-సర్కారుల మైత్రి

తరువాత శ్రీయుతులు రా॥ బ॥ జూటూరు రామయ్యశ్రేష్ఠి, శ్రీ కొప్పరపు సుబ్బరాయశ్రేష్ఠి, రాజా సుబ్బరాయశ్రేష్ఠిగార్లు, మాట్లాడుచు, గుంటూరు వర్తకసంఘమువారు రాయలసీమవారిని ఈ సందర్భమున ఈ కనకోత్సవమునకు ఆహ్వానించినందుకు తమ వందనములు డైరెక్టరుకు ఆచరించుచు, ఈ విధముగా రాయలసీమవారు, ఉత్తర సర్కారువారు పరస్పర మైత్రివల్ల, అన్యోన్యానురాగ మేర్పడి, యిప్పుడున్న వైషమ్యములు తొలగి, శీఘ్రముగా రాయలసీమవారు, ఉత్తర సర్కారువారు ఐకమత్యముతో, సాధించిన, ఆంధ్రరాష్ట్రము త్వరితముగా సిద్ధించునని నుడివిరి. యికమీదట వైశ్య ప్రముఖులు తమ విజ్ఞానమును, ధనలక్ష్మిని భారతీయ పరిశ్రమాభివృద్ధికితోడ్పడి, అన్నివిధముల వ్యాపారమును వృద్ధిచేసి, ఇంగ్లాండు దేశములో వర్తకులే రాజ్యతంత్రమును ఎట్లు జరుపుచున్నారో, అట్లే వైశ్యులుకూడా వారిపద్ధతిని అవలంబించవలెనని కోరిరి. పత్రికాలుకూడా ఈవాణిజ్యాభివృద్ధికి, సంఘాభివృద్ధికి దోహదమివ్వవలెనని వేడిరి.

అధ్యక్షుల ఉపన్యాసము

శ్రీ రావుసాహెబు యస్. విరూపాక్షశెట్టి బి. ఎ., గారు ఈక్రింది అధ్యక్షోపన్యాస మొసగిరి.

ఈసభకు రాయలసీమ నివాసియైన తమ్ము రప్పించి, అధ్యక్షపదవి యిచ్చినందుకు తమవందనము లర్పించుచు, శ్రీయుత ఆదినారాయణసుప్తగారు స్థాపించు మాసపత్రిక సంఘసేవను ప్రోత్సహించవలెనని కోరిరి.

మహాశయులారా:—మానవుడు నాగరకతచెందినది మొదలు నేటివరకును ప్రపంచ చరిత్రను పరిశోధించి జూచిన సర్వకాల సర్వావస్థల యందును దేశోన్నత్యమునకు వాణిజ్యమే ముఖ్యాధారము. యంత్రముల కనిపెట్టక పూర్వము చేతితో పరిశ్రమలు అభివృద్ధి చెందుచుండినవి. కాలక్రమమున నాగరకత హెచ్చిన కొలది మానవుడు యంత్రముల కనిపెట్ట గలిగెను. అట్టి యంత్రములలో దూదిప్రెస్ ఒకటి. దీనిని బ్రహ్మప్రెస్ అనికూడా యందురు. ప్రథమమున హిందూదేశములో పండినపత్తిలో విశేషభాగము ఇంగ్లాండు దేశమునకు ఎగుమతి అగుచుండెను. ఆకాలములో జపానుదేశము యిప్పటి అంత అభివృద్ధి చెందియుండలేదు. మన దేశములో పండిన పత్తిని చేతిగిరుకలతో దూదిగామార్చి దానిని ఆంగ్ల దేశములకు నౌకలమీదుగ దిగుమతిచేయుచుండెడివారు. ఆనాటి నౌకలయజమానులు ఎగుమతియగు వస్తువులపైన అవి నావలో ఆక్రమించు స్థలములబట్టి చార్జీ చేయుచుండెడివారు. అందుచేత మన దేశములయందు ఎగుమతి అగు దూదిపైన ఎగుమతిఖర్చు విశేషముగా అగుచుండినది. ఆ ఖర్చులను తగ్గించుకొరకు ఆంగ్లేయవర్తకులు ప్రథమమున తమ దేశములో యీ యంత్రమును స్థాపించిరి. తరువాత ఈ యంత్రముచే దూదిబేలులు (బల్లింగులు) ఆ పరిమాణముతగ్గి నావలో ఆక్రమించు స్థలముకూడా విశేషముగా తగ్గినది. తరువాత నావ యజమానులు, ఈ విషయమును గుర్తించిన తరువాత, తూకముమీద చార్జీ చేయబడిరి.

ఏది ఎట్లుండినను యిటువంటి పరిశ్రమలు మన దేశములో అత్యంతావశ్యకము. హిందూదేశములో నేటివరకు నూటికి 80 మంది వ్యవసాయముమీద ఆధారపడివున్నారు. వ్యవసాయము వల్ల లభించు సంపాదన ప్రజలజీవనాధారములకు సంవత్సరముపొడుగునాచాలదు. అందుచేత మనము పరిశ్రమలను వృద్ధిచేసినకాని దేశములోని ఆర్థిక దుస్థితి బాగుపడదు. నేటికి 50 సంవత్సరములక్రిందట మిక్కుటమగు దూరదృష్టి కలిగి దేశోన్నత్యమునకుగాను యిట్టి యంత్రములను చన్నరాజధానిలో అనేకచోట్ల స్థాపింపబడి శ్రీ॥ శ్రీ॥ రావుబహదూర్ ఆర్కాటు సభాపతి మొదలియారుగారి స్వార్థత్యాగము, విశాల దృష్టియు, కార్యదీక్షయు మిక్కిలి శ్లాఘనీయము.

(అధ్యక్షులవారి శ్రీ ఆర్కాటు సభాపతి మొదలియారుగారి చరిత్రనుగూర్చి విన్నవించిరి.)

శ్రీ సభాపతి మొదలియారు వాణిజ్యములో దిగి ఈ దూదిప్రెసులను అనేక స్థలములలో స్థాపించి కీర్తి బడసిరి. అట్టి యంత్రములలో ఒకటి అయిన గుంటూరు వర్తకుల దూదిప్రెసు కంపెని అగ్రగణ్యమైనది. ఈ కంపెని 50 సంవత్సరములనుండి పోషించిన డైరెక్టరులకు నా హృదయపూర్వక వందనములు. మరియు యీ కంపెనివారు పరిశ్రమలకును, వాణిజ్యములకున్ను చేయూత యొసంగవలెను. రమారమి 50 సంవత్సరములు ఎడతెగక మీరు చేసినకృషి కేవలము మాసంస్థకే గాక ఆంధ్రదేశమున కంతటికు పయోగకరమైనది, మీరు కాలక్రమమున ఆంధ్రదేశమున నూలు, గుడ్డల మిల్లులు స్థాపించి, ఆంధ్రదేశమున ఉత్పత్తియగు దూదిని ఈ దేశమునందలి జనుల ఉపయోగార్థము నూలును గుడ్డలను తయారుచేయించి విదేశములనుండి దిగుమతి అగు గుడ్డల విలువ తగ్గించి హిందూదేశ ఆర్థికాభివృద్ధికి కారణభూతమై వుండుటకు యత్నించవలెనని ప్రార్థించుచున్నాను.

తరువాత ఈ కనకోత్సవము జయప్రదముగా జరుగుగాత అనివచ్చిన తంతివార్తలు చదువబడెను

శ్రీ రా॥ బ॥ తెల్లాకుల జాలయ్య శ్రేష్ఠిగారి వందనములతో సభముగిసెను.

రాజకీయఖైదీల విడుదల

జాన్సీ, నవంబరు 15:—

విఖ్యాత హిందీకవి మైథిలీశరణగుప్త, మండల కాంగ్రెసు సంఘసభ్యులు సర్దారు రాజేంద్రసింధు, నేటురామకృష్ణగార్లను నిన్న అగ్రాజయిలునుంచి వదిలారు. వీరు ముగ్గురు యీవారాళ జాన్సీ వచ్చారు. (అ. ప్రె.)

మదరాసులో వాన

మదరాసు, నవంబరు 16:—

నిన్నను పగలు వాన ఎక్కువ పడలేదు. కాని రాత్రంతా జల్లు. మొన్న 1.39 అం. వర్షించెను.

రెడుహిల్సు చెరువులో నీరు 45.36 అడుగులుంది. నిండుటకు 1 అడుగు తక్కువ.

వేయరు చక్రయ్యశెట్టిగారు నిన్న ఉదయం ఆ చెరువుకి పోయిచూచిరి. చెరువు గట్టు కొట్టివేయకుండుటకై చిన్నకాల్వచేసి కొంతనీరు బకింగుహాం కాల్వలోకి పోనిచ్చిరి

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.